


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 18-06-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 243 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# ఎన్ఆర్సీపై ఏపీ అసెంబ్లీలో తీర్మానం

## అమర జవాన్లకు ఏపీ అసెంబ్లీ సంతాపం

## ఏపీ శాసనసభ నిరవధిక వాయిదా



అమరావతి: ఆంధ్రప్రదేశ్ వార్షిక బడ్జెట్ 2020-21 కు శాసనసభ బుధవారం ఆమోదం తెలిపింది. దాంతోపాటు ద్రవ్యవినిమయ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఇక రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్ఆర్సీ (నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్)ను అమలు చేయబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఎన్ఆర్సీ, ఎన్పీఆర్కు సంబంధించి రాష్ట్ర శాసనసభ నేడు ఒక తీర్మానం ఆమోదించింది.భోజన విరామం తర్వాత సభలో ఈ తీర్మానాన్ని ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా ప్రవేశపెట్టారు. ఇదిలాఉండగా.. బడ్జెట్ ఆమోదానికి ముందు సరిహద్దుల్లో వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సభ్యులు రెండు నిముషాలపాటు మౌనం పాటించారు. అనంతరం శాసనసభను నిరవధిక వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ తమ్మినేని సీతారం ప్రకటించారు.

**అమర జవాన్లకు ఏపీ అసెంబ్లీ సంతాపం**

భారత్-చైనా బలగాల మధ్య జరిగిన ఘర్షణలో అమరులైన వీరసైనికులకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ బుధవారం సంతాపం తెలిపింది. భారత జవాన్ల మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించింది. ఈ సంతాప తీర్మాణాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారు. 'దేశసమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడే విధి నిర్వహణ చేస్తూ, ఇండియా చైనా సరిహద్దులోని గాల్వాన్ లోయవద్ద ఘర్షణలో అమరులైన 20 మంది మనదేశ వీర సైనికులకు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున ఈ శాసనసభ ఘనమైన నివాళులు అర్పిస్తోంది.

మొత్తం దేశంతోపాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వారందరి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తోంది.

తెలుగువాడు, పక్కరాష్ట్రం తెలంగాణలోని సూర్యాపేట వాసి కల్నల్ సంతోష్‌బాబు త్యాగం ఎప్పటికీ తెలుగు ప్రజలకు గుర్తుండిపోతుంది. వీరమరణం పొందిన మన సైనికులకు ఆత్మశాంతి చేకూరాలని

తరువాయి 2లో..



# సైనికుల త్యాగం వృథా కాదు

- రెచ్చగొడితే ధీటుగా బదులిస్తాం..
- చైనాకు మోదీ హెచ్చరిక
- అమర జవాన్లకు ప్రధాని మోదీ నివాళి



దిల్లీ: చైనా సరిహద్దులో ఘర్షణల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. చైనాకు గట్టి హెచ్చరికలు పంపారు. మన సైనికుల త్యాగం వృథా కాదని పేర్కొన్నారు. భారత్ తలచుకుంటే ఏదైనా చేయగ లుగుతుందన్నారు. కరోనా వ్యాప్తి, నివారణ అంశాలపై ముఖ్యమంత్రులతో రెండో రోజైన బుధవారం (జూన్ 17) ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రులతో పాటు పలువురు సీఎంలు పాల్గొన్నారు. గాల్వాన్ సరిహద్దులో అమరులైన సైనికులకు నివాళిగా ప్రధానితో పాటు ముఖ్యమంత్రులు 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా

తరువాయి 2లో..

# ఏపీలో మరో 351 కరోనా కేసులు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా వ్యాప్తి కొనసాగుతోంది. గడచిన 24 గంటల్లో 15,188 మంది నమూనాలు పరీక్షించగా 351 పాజిటివ్ కేసులు నిర్ధారణ అయినట్టు వైద్య ఆరోగ్యశాఖ బులిటెన్‌లో తెలిపింది. అయితే, వీటిలో విదేశాలు, పొరుగు రాష్ట్రాలకు చెందిన వారివే 76 ఉండగా.. రాష్ట్రంలో 275 పాజిటివ్ కేసులు వచ్చాయి. పొరుగు దేశాలు, రాష్ట్రాల నుంచి వచ్చిన వారితో కలిపి రాష్ట్రంలో ఇప్పటివరకు మొత్తం 7,071 కేసులు నమోదయ్యాయి. కొవిడ్ కారణంగా గడచిన 24 గంటల్లో కర్నూలు జిల్లాలో ఒకరు, గుంటూరు జిల్లాలో ఒకరు మృతి చెందారు. దీంతో రాష్ట్రంలో ఇప్పటి వరకు కొవిడ్ కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 90కి చేరింది. ఇప్పటి వరకు వివిధ

తరువాయి 2లో..

# కృష్ణా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం



## 10 మంది మృతి.. 14 మందికి గాయాలు

జగ్గయ్యపేట: కృష్ణా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జగ్గయ్యపేట మండలం వేదాద్రి వద్ద ట్రాక్టర్- లారీ ఢీకొన్న ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారు. ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు, ఏడుగురు మహిళలు ఉన్నారు. మరో 14 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను జగ్గయ్యపేట

తరువాయి 2లో..

# దేశంలో మళ్లీ లాక్‌డౌన్ ఉండదు

- ఆరోగ్య మౌలిక సదుపాయాల బలోపేతానికి కృషి చేయాలి
- క్రమశిక్షణతోనే దేశంలో కరోనా ఎక్కువగా వ్యాపించకుండా అడ్డుకోగలం
- దేశ వ్యాప్తంగా సుమారు 900 కరోనా పరీక్ష కేంద్రాలు
- లాక్‌డౌన్ ఊహాగానాలపై ప్రధాని మోదీ స్పష్టత

దిల్లీ : దేశంలో మరోమారు లాక్‌డౌన్ ఉండబోదని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. అన్‌లాక్-2 ఎలా అమలు చేయాలన్న విషయమై చర్చించాలని అన్నారు. కరోనా ఉద్ధృతి అధికంగా ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల పాలనాధికారులతో బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ సీఎం కేసీఆర్ లాక్‌డౌన్ అంశాన్ని ప్రస్తావించారు. దేశంలో మళ్లీ లాక్‌డౌన్ విధిస్తారనే వదంతులు వస్తున్నాయని అన్నారు. ఈ విషయంలో స్పష్టతనివ్వాలని ప్రధాని మోదీని కేసీఆర్ కోరారు. దీనిపై ప్రధాని స్పష్టతనిచ్చారు. దేశంలో లాక్‌డౌన్‌ల దశ ముగిసి.. అన్‌లాక్‌ల దశ ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం అన్‌లాక్-1 నడుస్తోందన్నారు. అన్‌లాక్-2 ఎలా అమలు చేయాలన్న విషయమై చర్చించాలని ముఖ్యమంత్రులతో మోదీ అన్నారు. దేశంలో కరోనా కేసుల తీవ్రత అంతకంతకూ పెరుగుతున్నందున మరోమారు లాక్‌డౌన్ విధిస్తారన్న ఊహాగానాల నేపథ్యంలో ప్రధాని మోదీ స్పష్టతనివ్వడం గమనార్హం.

లాక్‌డౌన్ సమయంలో ప్రజలు పాటించిన క్రమశిక్షణతోనే దేశంలో కరోనా ఎక్కువగా వ్యాపించకుండా అడ్డుకోగలిగామని ప్రధాని మోదీ అన్నారు. అలానే కరోనా సోకిన కారణంగా సమాజంలో వివక్షను ఎదుర్కొంటున్న వారికి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రాలు కరోనా టెస్టుల సంఖ్యను మరింత పెంచాలని, వైద్య సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుత లాక్‌డౌన్ జూన్ 30తో ముగియనున్న నేపథ్యంలో కరోనా తీవ్రత అధికంగా ఉన్న రాష్ట్రాల్లో ఏవిధంగా ముందుకెళ్లాలనే దానిపై ప్రధాని ఈ సమావేశంలో చర్చించారు.

"మనం ఆరోగ్య మౌలిక సదుపాయాల బలోపేతానికి కృషి చేయాలి. అప్పుడే వైరస్ సోకిన ప్రతి ఒక్కరికి వైద్యం అందించగలం. వైరస్ నుంచి కోలుకుంటున్న వారి సంఖ్య కూడా పెరుగుతుంది. అలానే మనం టెస్టుల సంఖ్య కూడా పెంచాలి. అప్పుడే వైరస్ సోకిన వారిని త్వరగా గుర్తించి ఐసోలేషన్‌కి తరలించి వైద్యం అందించగలం. దేశ వ్యాప్తంగా సుమారు 900 కరోనా పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. లక్షల సంఖ్యలో



కరోనా ప్రత్యేక పడకలు, ఆక్సిజన్ సదుపాయంతో వేల సంఖ్యలో క్వారంటైన్, ఐసోలేషన్ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి" అని ప్రధాని తెలిపారు.

"కరోనాపై పోరులో భావోద్వేగంతో కూడిన అంశం కూడా ఉంది. వైరస్ సోకుతుందనే అనే భయాలను తొలగించేందుకు ప్రజలకు సహాయం చేయాలి. కరోనా నుంచి కోలుకునే వారి సంఖ్య వేగంగా పెరుగుతూనే ఉంది. కరోనా సోకిన వారు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని ప్రధాని పేర్కొన్నారు. ప్రజలు ఒకే చోట ఎక్కువగా గుమిగూడడం, భౌతిక దూరం నిబంధనలు పాటించకపోవడం, రోజులో వేలాది మంది బయట సంచరించడం వంటి కారణాలతో కొన్ని నగరాల్లో కరోనా కట్టడి మరింత

తరువాయి 2లో..





విశాఖపట్నం విజిలెన్సు ఎన్ఫోర్స్ మెంట్ ఎస్ పి గా భాద్యతలు చెపట్టిన యంగ్ & డైనమిక్ పోలీస్ ఆఫీసర్ లక్ష్మణరావుకి మర్యాద పూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేస్తున్న జై భారత్ నగర్ గ్రామఅధ్యక్షుడు డాక్టర్ బొగ్గు శ్రీను.

## నాగావళి ఎల్.ఎం.సి ఆధునీకరణ చేపట్టాలి

శ్రీకాకుళం : నాగావళి నది ఎడమ ప్రధాన కాలువకు ఆధునీకరణ చేపట్టాలని రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డికి శాసన సభ్యులు కంబాల జోగులు, విశ్వసరాయి కళావతి, డిసిసిబి ఛైర్మన్ పాలవలస విక్రాంత్ వినతి పత్రం సమర్పించారు. బుధ వారం విజయవాడలో ముఖ్య మంత్రికి కలసి వినతి పత్రం సమర్పిస్తూ నాగావళి ఎల్.ఎం.సి ఆధునీకరణ జరగకపోవడంతో పాలకొండ, రాజాం నియోజకవర్గంలోని రైతులు సమస్యలకు గురి అవుతున్నారని వివరించినట్లు బుధ వారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కంబాల జోగులు, విశ్వసరాయి కళావతి, పాలవలస విక్రాంత్ తెలిపారు. దీనిపై ముఖ్య మంత్రి స్పందిస్తూ త్వరలో పనులు చేపట్టుటకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు వివరించారు.

## నష్టాల్లో ముగిసిన మార్కెట్లు

ముంబయి: భారత్ - చైనా మధ్య నెలకొన్న సరిహద్దు ఘర్షణల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. దీనికి తోడు దేశంలో కరోనా వైరస్ తీవ్రత పెరుగుతుండడం స్టాక్ మార్కెట్లపై ప్రభావం పడింది. దీంతో సెన్సెక్స్ 97 పాయింట్ల కోల్పోయి 33,508 వద్ద ముగిసింది. నిఫ్టీ 33 పాయింట్లు కోల్పోయి 9,881 పాయింట్ల వద్ద స్థిరపడింది. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల వాతావరణం ఉన్నప్పటికీ.. దేశీయ సూచీలు మాత్రం ఆద్యంతం ఊగిసలాటలో పయనించాయి.

**మొదటి పేజీ తరువాయి**

## సైనికుల త్యాగం వృథా కాదు

సైనికుల త్యాగాలు ఎన్నటికీ మరువలేమని ప్రధాని పేర్కొన్నారు. వారి త్యాగం వృథాగా పోదని దేశానికి హామీ ఇస్తున్నట్లు ప్రకటించారు. భారత సార్వభౌమాధికారంపై రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దేశ ఐక్యత, సార్వభౌమాధికారం తమకు అత్యంత ప్రాధాన్య అంశాలని తెలిపారు. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని.. కానీ, ఎవరైనా రెచ్చగొడితే దీటుగా బదులివ్వడానికి సిద్ధమని పేర్కొన్నారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు దేశం సిద్ధంగా ఉందని తెలిపారు. లఢక్‌లోని గాల్వన్ లోయలో భారత్, చైనా సైనికుల మధ్య చోటు చేసుకున్న ఘర్షణలు తీవ్ర హింసాత్మక ఘటనకు దారి తీసిన సంగతి తెలిసిందే. సోమవారం (జూన్ 15) రాత్రి జరిగిన ఘర్షణల్లో ఇండియన్ ఆర్మీకి చెందిన 20 మంది సైనికులు అమరులయ్యారు. వీరిలో తెలంగాణలోని సూర్యాపేటకు చెందిన కల్నల్ సంతోశ్ బాబు ఉన్నారు. చైనా వైపున కూడా 40 మంది వరకు సైనికులు మరణించినట్లు తెలుస్తోంది. చైనా సరిహద్దులో ఘర్షణల అంశంపై ప్రధాని మోదీ అఖిలపక్ష భేటీకి పిలుపునిచ్చారు. శుక్రవారం (జూన్ 19) సాయంత్రం 5 గంటలకు అన్ని పార్టీల అధ్యక్షులతో సమావేశం నిర్వహించనున్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశం జరుగుతుంది. దేశంలోని అన్ని పార్టీల అధ్యక్షులు పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేయాల్సిందిగా ప్రధాని కార్యాలయం బుధవారం ట్వీట్ చేసింది.

**చైనా అంశంపై ప్రధాని మోదీ కీలక నిర్ణయం.. జూన్ 19న అఖిలపక్ష భేటీ**

చైనా సరిహద్దులో ఘర్షణల అంశంపై ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారు. అఖిలపక్ష భేటీ నిర్వహించడానికి ముహూర్తం ఖరారు చేశారు. శుక్రవారం (జూన్ 19) సాయంత్రం 5 గంటలకు అన్ని పార్టీల అధ్యక్షులతో సమావేశం నిర్వహించి ఈ అంశంపై అభిప్రాయాలు తీసుకోనున్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో దేశంలోని అన్ని పార్టీల అధ్యక్షులు పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేయాల్సిందిగా ప్రధాని కార్యాలయం బుధవారం ఓ ప్రకటనలో కోరింది.

**21న కీలక సందేశం..**

గాల్వాన్ లోయలో భారత సైనికుల మరణాలు, చైనా సరిహద్దులో నెలకొన్న ఉద్రిక్తత నేపథ్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈనెల 19న (శుక్రవారం) జరగబోయే భేటీకి సంబంధించి ఈమేరకు ఆయా పార్టీలకు సమాచారమిచ్చారు. అయితే ఆల్ పార్టీ మీటింగ్ కు మోదీ, షా కూడా వస్తారా? లేక గతంలో మాదిరే రక్షణ మంత్రి రాజ్ నాథ్ సారథ్యం వహిస్తారా? అనేది తెలియాల్సిఉంది. ఆల్ పార్టీ మీటింగ్ లో వెల్లడయ్యే అభిప్రాయాలు, రాబోయే రోజుల్లో చైనా నుంచి వెలువడే ప్రకటనలకు అనుగుణంగా ప్రధాని మోదీ ఈనెల 21న జాతినుద్దేశించి కీలక సందేశం ఇస్తారని కేంద్ర వర్గాలు పేర్కొన్నాయి.

## కృష్ణా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులంతా ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం గోపవరం గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. వీరంతా వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దర్శనానికి వెళ్లి వస్తుండగా ఆలయ సమీపంలోనే ఈ ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న సిమెంట్ లారీ వీరు ప్రయాణిస్తున్న ట్రాక్టర్‌ను బలంగా ఢీకొట్టడంతో పల్టీ కొట్టింది. ప్రమాద సమయంలో ట్రాక్టర్‌లో 30 మంది వరకు ప్రయాణిస్తున్నట్లు సమాచారం. చికిత్స పొందుతున్న వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

## ఏపీలో మరో 351 కరోనా కేసులు

ఆసుపత్రుల్లో చికిత్స పొంది కోలుకుని డిశ్చార్జి అయిన వారి సంఖ్య 2,906కి చేరింది. ప్రస్తుతం వివిధ కొవిడ్ ఆసుపత్రుల్లో 2559 మంది చికిత్స పొందుతున్నారు.

## దేశంలో మళ్లీ లాక్‌డౌన్ ఉండదు

సంక్లిష్టంగా మారిందని ప్రధాని అన్నారు. ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని మోదీ విజ్ఞప్తి చేశారు.

కేంద్ర వైద్యారోగ్య మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం దేశంలో రికవరీ రేటు 52.79 శాతంగా ఉంది. గడచిన 24 గంటల్లో భారత్‌లో కొత్తగా 10,794 కరోనా కేసులు నమోదయ్యాయి. దీంతో దేశం మొత్తం మీద కేసుల సంఖ్య 3.5 లక్షలకు చేరుకుంది. ఆరో రోజు వరుసగా 10,000 కేసులు నమోదయినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. ఇప్పటి వరకు దేశంలో కరోనా మృతుల సంఖ్య 11,903కి చేరింది. ఢిల్లీ, ముంబయి నగరాల్లోనే కేసుల తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది.

## ఎన్‌ఆర్‌సీపై ఏపీ అసెంబ్లీలో తీర్మానం

భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాం' అని సీఎం జగన్ పేర్కొన్నారు.

**ఎన్‌ఆర్‌సీపై ఏపీ అసెంబ్లీలో తీర్మానం**

రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్‌ఆర్‌సీ (నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్)ను అమలు చేయబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది. అదే విధంగా ఈ అంశానికి సంబంధించి గతంలో ప్రకటించిన విధానానికే కట్టుబడి ఉన్నామని తెలిపింది. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సమావేశమైన ఆంధ్రప్రదేశ్ శాసనసభ.. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఎన్‌ఆర్‌సీ, ఎన్‌పీఆర్‌కు సంబంధించి రాష్ట్ర శాసనసభ బుధవారం ఒక తీర్మానం ఆమోదించింది. భోజన విరామం తర్వాత సభలో ఈ తీర్మానాన్ని ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా ప్రవేశపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్‌పీఆర్ 2020 (నేషనల్ పాపులేషన్ ఆఫ్ రిజిస్టర్)లో కొత్తగా చేర్చిన అంశాలతో ముస్లింలలో భయాందోళనలు పెరిగాయని అన్నారు. అందువల్ల 2010 నాటి ఫార్మట్ ప్రకారమే ఎన్‌పీఆర్ అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. ఆ మేరకు ఎన్‌పీఆర్ 2020లో కేంద్ర ప్రభుత్వం మార్పులు చేయాలని స్పష్టం చేశారు. మైనారిటీలలో నెలకొన్న అభద్రతా భావం తొలగించి, వారిలో మనోధైర్యం నింపేందుకు సీఎం వైఎస్ జగన్ ఎన్నో మంచి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అంజాద్‌బాషా అన్నారు. అందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్‌ఆర్‌సీని అమలు చేయబోమని గతంలో సీఎం అన్నారని ఆయన ప్రస్తావించారు.

**అభ్యంతరకర అంశాలు**

గతంలో కూడా 2010, 2015లో ఎన్‌పీఆర్ నిర్వహించారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. అయితే ఇప్పుడు 2020లో నిర్వహిస్తున్న ఫార్మట్‌లో కొన్ని అభ్యంతర అంశాలు ఉన్నాయని పేర్కొన్నారు. తల్లిదండ్రుల వివరాలు, వారు పుట్టినతేదీ, ప్రదేశానికి సంబంధించిన వివరాలతో పాటు, ఇంకా మాతృభాషకు సంబంధించి కొన్ని అభ్యంతరాలు ఉన్నాయని అంజాద్ బాషా అన్నారు.

అందుకే మార్చి 4న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఎన్‌ఆర్‌సీ, ఎన్‌పీఆర్‌కు వ్యతిరేకంగా తీర్మానం చేశామని అంజాద్‌బాషా తెలిపారు. దాని ఆధారంగా ఇప్పుడు సభలో మరో తీర్మానం ప్రవేశపెడుతున్నామని తెలిపారు.

# కరోనాపై అప్రమత్తతే ఆయుధం



శ్రీకాకుళం : కరోనా వైరస్ వ్యాధి బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ పిలుపునిచ్చారు. ప్రజల అప్రమత్తతే ఆయుధమని పేర్కొన్నారు. జిల్లాలో కరోనా కేసులు పెరుగుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. బుధవారం మందస మండల కేంద్రంలో కంటైన్మెంటు జోన్ ను కలెక్టర్ పరిశీలించారు. కంటైన్మెంటు జోన్ లో పాటించాల్సిన నియమాలను అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారి వలన జిల్లాలో కేసులు బాగా పెరిగాయని చెప్పారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారు దగ్గరి బంధువులైనా, ప్రాణ స్నేహితులైనా కలవవద్దని హితవు పలికారు. బయట నుండి వచ్చిన వ్యక్తుల కలిసిన వ్యక్తులతోపాటు వారి కుటుంబాలకు, సమాజానికి కూడా కరోనా సోకే అవకాశాలు ఉన్నాయని గ్రహించాలని పేర్కొన్నారు. హెూమ్ క్వారంటీన్ లో ఉండుటకు అంగీకార పత్రం ఇచ్చిన వ్యక్తులను హెూమ్ క్వారంటీన్ కు పంపిస్తున్నామని వారు విధిగా హెూమ్ క్వారంటీన్ ను పాటించాలని కోరారు. హెూమ్ క్వారంటీన్ నిబంధనలు ఉల్లంఘించినందుకు సారవకోట మండలంలో ఒక వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేసామని ఆయన స్పష్టం చేసారు. హెూమ్ క్వారంటీన్ ను 14 రోజులు విధిగా పాటించాలని ఆయన స్పష్టం చేసారు. ప్రజలు ఇష్టానుసారం బయటకు రావడం హానికరమని పేర్కొన్నారు. లాక్ డౌన్ సడలింపులు ఇవ్వడంతో కరోనా తగ్గిందని భావిస్తున్నారని, అప్రమత్తంగా ఉండాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. ప్రజలు బయట పనులను త్వరగా ముగించుకుని ఇంటి వద్ద ఉండాలని ఆయన సూచించారు. ప్రతి వ్యక్తి మాస్కు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని, శానిటైజర్ వినియోగించాలని తెలిపారు. మాస్కులు ధరించని వారికి అపరాధ రుసుము వేయడం జరుగుతుందని చెప్పారు. తాజా చేపలు కొనుగోలు చేయాలనే తాపత్రయంతో ప్రజలు కరోనా ప్రమాదాన్ని మరచిపోతున్నారని కలెక్టర్ అన్నారు. తాజా చేపల కొనుగోలుకు వెళ్ళి %--% తాజాగా కరోనా పాజిటివ్ గా మారవద్దని ఆయన కోరారు. చేపలు, కూరగాయల మార్కెట్ ల వద్ద భౌతిక దూరం పాటించుటకు మార్కింగు వేయాలని, మద్యం దుకాణాల వద్ద విధిగా దూరం పాటించాలని, మాస్కులు, గొడుగులు ధరించాలని అన్నారు. మీ రక్షణ, మీ కుటుంబ రక్షణను గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ఒకటి, రెండు వారాల్లో కరోనా వైరస్ సామాజిక వ్యాప్తి ప్రారంభం అవుతుందని చెప్పారు. కరోనా పాజిటివ్ వచ్చే వారిని వారి ఇంటిలోనే చికిత్స చేయించుటకు చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. కోవిడ్ ఆసుపత్రిలో తీవ్రత అధికంగా ఉండే కేసులను మాత్రమే చికిత్స చేసి మిగిలిన వారిని ఇంటి వద్దనే చికిత్స అందించనున్నామని అన్నారు.

కంటైన్మెంట్ జోన్లలో విస్తృతంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. కంటైన్మెంట్ జోన్ల నుండి ఎవరూ బయటకు రాకూడదని, ఎవరూ లోనికి వెళ్లరాదని స్పష్టం చేసారు. ఆ ప్రాంత వాసులకు నిత్యావసరాలు, తాగు నీరు, సరుకులను మొబైల్ ద్వారా అందించాలని పేర్కొన్నారు. కంటైన్మెంటు జోన్లలో జ్వరం, దగ్గు, ఆయాసం తదితర రుగ్మతలతో ఉన్నవారిని, వృద్ధులను గుర్తించాలని వారిపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.



చైనా సరిహద్దు లడఖ్ లోని గాల్వాన్ వ్యాలీలో జరిగిన చైనా ఘర్షణ పోరాటంలో వీరమరణం పొందిన మన తెలుగు ముద్దుబిడ్డ కర్నల్ సంతోష్ బాబు ఘన నివాళు లు అర్పించిన 50 వ వార్డు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వావిలపల్లి ప్రసాద్. ఈ కార్యక్రమంలో కనమటి రఘు, సీపాన రాము, తమ్మినేని దాలినాయుడు ,సనపల హరి,మెట్ట రవి , సనపల రమేష్ , సనపల శ్రీకాంత్ , తదితరులు పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది.

## వారి సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి'

విజయవాడ : సరిహద్దుల్లో చైనా బలగాలతో జరిగిన పోరాటంలో ప్రాణాలు విడిచిన 20 మంది భారత వీర జవాన్లకు నివాళిగా గుణదాల వైస్సార్సీపీ నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఇంఛార్జ్ దేవినేని అవినాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ.. దేశ సంరక్షణ కోసం జవాన్లు ఎనలేని త్యాగం చేస్తున్నారని కొనియాడారు.

మన కోసం, మన దేశం కోసం ఎంతో మంది దేశ సరిహద్దుల్లో పోరాడుతున్నారని, వారి వల్లే మనం ప్రశాంతంగా ఉండగలుగుతున్నామన్నారు. భౌతికంగా వారు మన మధ్య లేకపోయినా వారి సేవలు శాశ్వతంగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని ప్రశంసించారు. సైనికుల పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నాటుసారా బెల్లం పులుపు ధ్వంసం




నర్సీపట్నం రూరల్ : పోలీస్ స్టేషన్ పరిధిలో చెట్టుపల్లి గ్రామ పొలిమేరలో నాటుసారా తయారు చేస్తున్న భట్టివద్ద 800 లీటర్ల బెల్లం పులుపును ఎస్సై టి.రవికుమార్ మరియు సిబ్బంది రైడ్ చేసి ధ్వంసంచేశారు.

నక్కపల్లి సర్కిల్ నక్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రాజయ్యపేట గ్రామ పొలిమేరలో నాటు సారా తయారు చేస్తున్న భట్టివద్ద 15 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి 50 లీటర్ల బెల్లం పులుపును ఎస్సై రామకృష్ణ మరియు సిబ్బంది రైడ్ చేసి ధ్వంసంచేశారు.

# కరోనా రోగులకు ప్రాణదాతగా మారిన ఔషధం!

*డెక్సమెథసోన్ ప్రయోగ ఫలితాల్లో పురోగతి! - బ్రిటన్ శాస్త్రవేత్తలను ప్రశంసించిన(డబ్ల్యూహెచ్ఓ)*




వాషింగ్టన్: ప్రపంచవ్యాప్తంగా కరోనా మహమ్మారిని ఎదుర్కొనేందుకు వ్యాక్సిన్‌తో పాటు ఔషధంపై ముమ్మర పరిశోధనలు జరుగుతున్నాయి. తాజాగా 'డెక్సమెథసోన్' అనే జనరిక్ ఔషధం కరోనా రోగుల్లో మరణాల తీవ్రతను తగ్గిస్తున్నట్లు ప్రాథమిక ప్రయోగాల్లో నిరూపితమైందని బ్రిటన్ శాస్త్రవేత్తలు ఈ మధ్యే ప్రకటించారు. తాజాగా ప్రపంచ ఆరోగ్యసంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కూడా దీన్ని ధ్రువీకరిస్తూ కరోనా ఔషధ పురోగతిలో ఇది గొప్ప విషయమంటూ బ్రిటన్ శాస్త్రవేత్తలను ప్రశంసించింది.

'ఆక్సిజన్, వెంటిలేటర్ సహాయంతో చికిత్స పొందుతున్న కొవిడ్ రోగుల మరణాల సంఖ్యను తగ్గించడంలో ఉపయోగపడుతున్న మొదటి ఔషధం ఇదే' అని ప్రపంచ ఆరోగ్యసంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ ప్రకటించారు. ఎంతో మంది ప్రజలను కాపాడగలిగే ఈ ఔషధం ప్రయోగాల్లో పురగతి సాధించేందుకు కృషిచేసిన బ్రిటన్ ప్రభుత్వం, యూనివర్సిటీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్‌ను అభినందిస్తున్నట్లు డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ వెల్లడించారు. వీరితోపాటు ఈ పురోగతికి దోహదపడిన ఆసుపత్రులు, రోగులను కూడా అభినందిస్తున్నామని తెలిపారు.

డెక్సమెథసోన్ ఔషధం ప్రయోగ ఫలితాల గురించి బ్రిటన్ శాస్త్రవేత్తలు ప్రపంచ ఆరోగ్యసంస్థ నిపుణులతో పంచుకున్న అనంతరం (డబ్ల్యూహెచ్ఓ) ఈ ప్రకటన చేసింది. దీనిపై మరింత విశ్లేషణ అనంతరం పూర్తి సమాచారం ఇస్తామని తెలిపింది. అయితే, ఈ ఔషధాన్ని కొవిడ్ రోగులకు ఎలా, ఎప్పుడు వినియోగించాలో అనే విషయాన్ని (డబ్ల్యూహెచ్ఓ) ప్రయోగ మార్గదర్శకాల్లో త్వరలోనే పొందుపరుస్తామని తెలిపింది. అంతకుముందు, "అతి తక్కువ ధరకు లభించే ఈ ఔషధం కొవిడ్-19తో బాధపడుతూ వెంటిలేటర్‌పై ఉన్నవారికి ఆక్సిజన్‌లా పనిచేస్తోంది" అని ఆక్సఫర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ మార్టిన్ లాండ్రే తెలిపారు. ఈ జనరిక్ ఔషధం వ్యాధి తీవ్రతను తగ్గిస్తున్నట్లు ప్రయోగాల్లో గుర్తించామని మరో పరిశోధకుడు పీటర్ హార్బీ తెలిపారు.

# వ్యాధులపై అవగాహన కల్పించే బాధ్యత ప్రత్యేకాధికారులదే

## జివియంసి అదనపు కమిషనర్ డా.వి.సన్యాసిరావు



విశాఖపట్నం : జి.వి.ఎం.సి. పరిధిలో వర్షాకాలం సీజన్ లో వ్యాధులు ప్రబలు కుండా తగు జాగ్రత్తలు ప్రజలు తీసుకునేటట్లు అవగాహన కల్పించే బాధ్యత వార్డు స్థాయి ప్రత్యేకాధికారులదే అని కార్పొరేషన్ అధనపు కమీషనర్ డా. వి. సన్యాసి రావు అన్నారు. ప్రధాన కార్యాలయపు సమావేశపు మందిరంలో సీజనల్ వ్యాధులపై పర్యవేక్షించేందుకు నియమింపబడిన వార్డు ప్రత్యేకాధికారులు, మలేరియా ఇన్ స్పెక్టర్లు, మలేరియా సిబ్బందికి వ్యాధులు ప్రబలుకుండా తీసుకునే ముందస్తు జాగ్రత్తలుపై మరింత అవగాహన కల్పించుటకు సమావేశం ఏర్పాటుచేశారు. సమావేశంలో బయోలజిస్టు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సీజనల్ వ్యాధులు ప్రబలడానికి ముఖ్య కారకాలైన దోమలు వృద్ధి ఎలా ఉంటుందో వివరించారు. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులుకు కారణమైన దోమలు నిల్వవున్న మంచి నీటిలో పెరుగుతాయి కావున, నీటిని నిల్వచేయకుండా వారంలో ఒక రోజు ఆదివారంనాడు "డ్రై డే" గా పాటించేందుకు ప్రజలకు ముఖ్యంగా, మురికి వాడల్లోగల జనానికి పూర్తిగా అవగాహన కల్పించాలని చెప్పారు. అదనపు కమిషనర్ మాట్లాడుతూ, రాబోయే సీజన్ లలో నగర పరిధిలో మలేరియా, డెంగ్యూ వంటి కేసులు ప్రబలు కుండా, వార్డు ప్రత్యేకాధికారులు బాధ్యత తీసుకోవాలని, మలేరియా సిబ్బంది, వార్డు కార్యదర్సులతో సమన్వయము చేసుకొని, ప్రజల్లో వాటిపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ ఇంటికి వెళ్లి కరపత్రాలు, స్టిక్కర్లు వంటివి అందించి, ప్రజలకు ముఖ్యంగా మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. అలసత్వం వహించే సిబ్బందిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా సమావేశంలో సి.ఎం.ఓ.హెచ్. డా. శాస్త్రి, కన్సల్టెంటు జి.వి.వి.ఎస్.మూర్తి, సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధనపు కమీషనర్ డా. వి. సన్యాసి రావుతో పాటు, సి.ఎం.ఓ.హెచ్. డా. కె.ఎల్.ఎస్.జి. శాస్త్రి, బయోలజిస్ట్ పైడి రాజు, కన్సల్టెంటు జి.వి.వి.ఎస్.మూర్తి, వార్డు ప్రత్యేకాధికారులు, మలేరియా ఇన్ స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రెండో సారి కోవిడ్-19 పరీక్ష చేయించుకున్న

# విశాఖ ఎంపీ ఎంవీవీ

### - రిపోర్ట్ నెగిటివ్



విశాఖపట్నం : విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కరోనా వ్యాధి నిర్ధారణ పరీక్ష చేయించుకున్నారు. కింగ్ జార్జ్ ఆసుపత్రి , ఆంధ్ర మెడికల్ కాలేజీ లో ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ ఈ కరోనా నిర్ధారిత నాసల్ శ్వాబ్ పరీక్షలు చేశారు. పరీక్షల తదుపరి వచ్చిన రిపోర్ట్ లో నెగిటివ్ వచ్చిందని సుధాకర్ తెలిపారు .ఈ సందర్భంగా ఎంపీఎంవీవీ మాట్లాడుతూ కరోనా వ్యాధిపట్ల అప్రమత్తత అవసర మన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా మాస్కు ధరించాలని పిలుపుని కిచ్చారు. ఏ పీ ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి పర్యవేక్షణలో కరోనా కట్టడి రాష్ట్రంలో కొనసాగుతోందన్నారు.

# నాడు-నేడు పనులు ఆకస్మిక తనిఖీ

## జిల్లా విద్యా శాఖాధికారి లింగేశ్వరరెడ్డి



కోటఉరట్ల: మండలంలోని బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి లింగేశ్వరరెడ్డి ఆకస్మికంగా నాడు-నేడు పనులను తనిఖీ చేసారు.పనులు నాణ్యతగా ఉండేలా చూసే బాధ్యత ప్రధానోపాధ్యాయులదే అని అన్నారు. అనంతరం కోటఉరట్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల్లో జరుగుతున్న నాడు నేడు పనులును డి.ఇ.ఓ.లింగేశ్వరరెడ్డి,మండల విద్యాశాఖ అధికారి డి.వి.డి.ప్రసాద్ పరిశీలించారు. అనంతరం కోటఉరట్ల కె.జి.బి.వి విద్యాలయంకు వెళ్ళి స్పెషల్ ఆఫీసర్ వెంకట తులసీ సమక్షంలో నాడు-నేడు పనులను పాఠశాల యొక్క వంట శాలను పరిశీలించారు.మండల విద్యాశాఖ కేంద్రంలో ప్రధానోపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు జరుగుతున్న ఆన్లైన్ తరగతులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి డి.వి.డి.ప్రసాద్, కె.జి.బి.వి స్పెషల్ ఆఫీసర్ వెంకట తులసీ,పాములవాక ప్రధానోపాధ్యాయులు రవి,కోడవటీపూడి ప్రధానోపాధ్యాయులు మద్దిల కృష్ణ ప్రసాద్, తదితర ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# వార్డులో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

## 51వ వార్డు వైసీపి కార్పొరేటర్ అభ్యర్థి రెయ్యి వెంకటరమణ



కంచరపాలెం : వార్డు పరిధి లో ఉన్న ప్రాంతల్లో దీర్ఘ కాళికా సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని 51 వ వార్డు వైసీపి కార్పోరేటర్ అభ్యర్థి రెయ్యి వెంకటరమణ పెర్కొన్నారు .ఈమేరకు బుధవారం ఉదయం వార్డు పరిధి రాజీవ్ నగర్ తదితర ప్రాంతల్లో పర్యటించారు .

పర్యటనలో బాగంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కోలని పరిశరా ప్రాంతల్లో వ్యర్థాలు పేరుకుపోతున్నాయని స్థానికులు ఆయన దృష్టికి తీసుకు వెళ్ళారు . స్పందించిన ఆయన జీవీఎంసీ శానిటేషన్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళారు . స్పందించిన జీవీఎంసీ శానిటేషన్ సిబ్బంధి కోలనీలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. దింతో స్థానిక ప్రజల హర్షం వ్యక్తం చేసారు.

# అప్పన్న హుండీ లెక్కింపు

## 21 లక్షల 60 వేల ఆదాయం



సింహాచలం: శ్రీ సింహాద్రి నాధుని హుండీ లెక్కింపు కార్యక్రమం సింహగిరి పై బుధవారం నాడు ఆలయ అధికారులు చేపట్టారు. లాక్ డౌన్ ముందు మూడురోజులు మరియు ఇటీవల లాక్ డౌన్ సడలింపు లు అనంతరం ఏడు రోజులు మొత్తం 10 రోజులకు గాను భక్తులు నగదు 21 లక్షల 60 వేల 381 రూ లు సమర్పించగా బంగారం 26 గ్రాముల 500మిల్లీ లు వెండి 3 కేజీ ల 430 మిల్లీలు ఇత్తడి 3 కేజీ ల 400 గ్రాములు లభించాయి.

ఈ లెక్కింపు కార్యక్రమం ఈఓ డీ బ్రమరాంబ పర్యవేక్షణ లో దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

### హెచ్‌పిసిఎల్ ధాన్ ఫౌండేషన్

# ల్యాబ్ ఎక్విపిమెంట్ వితరణ



విశాఖపట్నం : హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పిసిఎల్) ధాన్ ఫౌండేషన్ కి రూ.2.5 లక్షల విలువైన మెడికల్ ల్యాబ్ ఎక్విప్మెంట్ సి.ఎస్. ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పా న్సిబిలిటీ) క్రింద శాంక్షన్ చేశారు. కంచరపాలెం సుభాష్ నగర్ లో ఉన్న శాంతి నగర్ కళంజియ సమాఖ్య లో వున్న సుహమ్ క్లినిక్ కి ల్యాబ్ ఎక్విప్మెంట్ లో కెమికల్ ఎనర్జైజర్, సెల్ కౌంటర్, వున్నాయి. బి.ఎన్ రావు, డిప్యూటీ జనరల్ మేనే జర్ (డి.జి.ఎమ్), హెచ్. ఆర్ ఎక్విప్మెంట్ ప్రారం భించారు. ఎం.కాళీ, పి.ఆర్.ఓ హెచ్‌పి సిఎల్ పాల్గొన్నారు. ధాన్ ఫౌండేషన్ రీజనల్ కో ఆర్డి నేటర్ రమా ప్రభ మాట్లాడుతూ స్వచ్ఛ్ భరత్, ప్లాంటేషన్, మెడికల్ క్యాంపుల కు రెగ్యులర్ గా సహాయం అందిస్తుంది. ఇప్పుడు ఈ మెడికల్ ఎక్విప్మెంట్ ద్వారా పేదవారికి ఆరోగ్య సేవలు అందుబాటు లోకి రావడానికి సహాయ పడుతుంది, హెచ్.పి.సి.ఎల్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధాన్ ఫౌండేషన్ డాక్టరు సౌజన్య, హెల్త్ కో ఆర్డినేటర్ పి.సి. హెచ్ కోటేశ్వర రావు, సిబ్బంది రజని, రాజేశ్వరి, కొండమ్మ, సుశీల, భారతి పాల్గొన్నారు.

# ప్రజల్లోకి కేంద్ర ప్రభుత్వ పథకాలు



మధురవాడ : కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రతి పథకాన్ని అందరకి చేరేలా కృషి చెయ్యాలని భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు నగర మైనారిటీ మోర్చా ప్రధాన కార్యదర్శి తాతపూడి ప్రదీప్ కుమార్ నేతృత్వంలో మహా విశాఖ జోన్ 1 పరిధి 7 వ వార్డ్ లో బుధవారం భారతీయ జనతాపార్టీ 2.0 అను పేరుతో ఇంటింటికి ప్రచార కార్యక్రమాలు చేపట్టారు, అనంతరం ప్రదీప్ మాట్లాడుతూ మోడీ రెండవ సారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టి అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకొన్నారని, ప్రవేశపెట్టిన పథకాలన్నీ కింద స్థాయిలో ఉన్నటువంటి పనిరుపేదలకు చేరాలని, ప్రపంచ దేశాలను అతలాకుతలం చేస్తున్న కరోనా మహమ్మారిని అరికట్టేందుకు సరైన నిర్ణయాలు తీసుకొన్నారని, అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరు లబ్దిపొందాలని బూత్ స్థాయి లో ఉన్నటువంటి ప్రతి గృహాన్ని కలిసి వాళ్లకు తెలియ చేస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో 7 వార్డు ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, బూత్ కమిటీ సభ్యులు కృపా వరం, భూమిక, ఎడ్ల రమ్య, హారిక తదితరులు పాల్గొన్నారు.

### అమరులైన 20 మంది వీర జవాన్లు

# అత్మలకు శాంతి కలగాలి




భీమునిపట్నం : భారత చైనా సరిహద్దు గల్వాన్ ఘాటీ వద్ద చైనా ఆర్మీ (పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ) కవ్వింపు చర్యలకు పాల్పడి భారత జవాన్లుపై దొంగ చాటున రాళ్ళు మరియు ఇనుప రాడ్లతో దాడిచేసిన దుర్ఘటనలో తెలంగాణా సూర్యపేటకు చెందిన తెలుగు తేజం కమాండింగ్ అధికారి కల్నల్ సంతోష్ బాబుతో పాటు అమరులైన 20 మంది వీర జవాన్లు అత్మలకు శాంతి కలగాలని భాజపా నగర కార్యదర్శి వాసుపల్లి శ్రీహరి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ ఘటన పై శ్రీహరి మాట్లాడుతూ

చైనా యొక్క దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తూ భారత సైనికుల మరణాలు భారతీయులందరిని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, సైనికులు బలిదానాలు ఊరికే పోవని చైనా దుందుడుకు చర్యలు ఆపకపోతే 1962 నాటి భారత్ కాదని మోదీ నాయకత్వంలో 2020లోని బలమైన భారతామని, కాబట్టి చైనా తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ దుర్ఘటనలో తెలుగు వారైనా కల్నల్ సంతోష్ బాబు మరణం తెలుగు ప్రజలందరినీ తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, కన్న కొడుకు లేకపోడం కడుపుతీపి తీర్చలేనిదైనప్పటికీ దేశం కోసం ప్రాణాలు అర్పించడం గర్వంగా ఉందని వారితల్లి అనడం తెలుగుజాతి కే గర్వకారణమంటూ, వీర మరణం పొందిన సంతోష్ బాబుకు శ్రద్ధాంజలి ఘటిస్తూ, వారి కుటుంబానికి ప్రగాడమైన సానుభూతి తెలియజేసారు.



*35వ వార్డు లో అనారోగ్యంతో మృతి చెందిన కల్లు పాకలు ఏరియాలో నివాసం ఉంటున్న ఒక పేద కుటుంబానికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35వ వార్డు అధ్యక్షులు, కార్పొరేటర్ అభ్యర్థి. అలుపన కనకరెడ్డి మానవతా హృదయముతో ఆయన కుటుంబానికి నెలకు సరిపడా రేషన్, రెండు బియ్యం బస్తాలు. కిరాణా సామాన్లు ఇవ్వడం జరిగినది మరియు వాళ్లకి రాబోయే రోజుల్లో ఏ అవసరం ఉన్నా నేను అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగినది.*

# సిఎఫ్ఎంఎస్‌లో బిల్లుల చెల్లింపులు జరపాలి




విశాఖపట్నం : జివియంసి సాధారణ పద్దులో పనులు సిఎఫ్ఎంఎస్ చేసిన చెల్లింపులు జారీ అయేటట్లు రాష్ట్ర ప్రభుత్వమునుండి అనుమతులు తీసుకోవలసిందదిగా కోరుచున్నాము. ఎందుకంటే రాష్ట్రములో ఉన్న అన్ని మునిసిపల్ కార్పొరేషన్స్ మరియు మునిసిపాలిటీ లలో ఈ సిఎఫ్ఎంఎస్ లో అప్లోడ్ చేసిన బిల్లులను రాష్ట్ర ప్రభుత్వము దాదాపు ఫిబ్రవరి 2020 వరకూ చెల్లింపులు జరిపారు. కావునా మన జీవీఎంసీ సాధారణ పద్దులో చేస్తున్న బిల్లులను కూడా సిఎఫ్ఎంఎస్ అప్లోడ్ చేసి బిల్లులు చెల్లింపులు జరపాలని కోరుచున్నాము.

**రాష్ట్ర ప్రభుత్వ నూతన ఇసుక విధానము మరియు ఇసుక కొరత** : రాష్ట్ర ప్రభుత్వ నూతన ఇసుక విధానము ద్వారా కాంట్రాక్టర్లు కు చాలా ఇబ్బందులకు గురిఅవుతున్నారు ఎందుకంటే %వూ=% (స్టాండర్డ్ షెడ్యూల్ రేట్స్) బల్క్ రేట్స్ ను విదించారు కానీ ఈ నూతన విధానము వచ్చిన దగ్గరనుండి ఈరోజువరకూ కాంట్రాక్టర్లు కు బల్క్ లో ఇసుకను తెచ్చుకోవడానికి అనుమతులు ఇవ్వలేదు. కనుకా స్థానిక యార్డ్ లో వున్న రేటును పరిగణలోనికి తీసుకొని ఎస్ఎస్ఆర్‌లో మార్పులు చేయించాలని కోరుచున్నాము మరియు కాంట్రాక్టర్లు కు ఇసుక తెచ్చుకొనే విధానాన్ని సరళీకృతము చేయవలసిందిగా కోరుచున్నాము.రాష్ట్ర ప్రభుత్వం నూతన ఇసుక విధానము అనుసరించి ఎస్ఎస్ఆర్‌లో సవరించి టెండర్లు పిలవాలని, మరియు గతములో ఎ ఉచిత ఇసుక విధానము) పిలిచిన పనులను దక్కించుకొని, చేస్తున్న కాంట్రాక్టర్లులకు నూతన ఇసుక విధానము ద్వారా చెల్లింపులు జరపాలని కోరుచున్నాము,రద్దు చేసిన పనులకు ఇఎండిలు త్వరతగతిన చెల్లింపులు జరపాలని కోరుచున్నాము,: రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన యూఓ నోట్/సర్క్యులర్ ఆధారముగా జీవీఎంసీ వారు పనులను రద్దుచేశారు. రద్దు చేసిన పనులకు ఇఎండిలు త్వరతగతిన చెల్లింపులు జరపాలని కోరుచున్నాము. దాదాపు ఏడాది కాలము గడిచినా ఈ రోజు వరకూ ఇఎండిలు కాంట్రాక్టర్స్ కి వెనుకకు ఇవ్వలేదు. కనుక వెంటనే సంబంధిత అధికారులను ఆదేసించవలసిందిగా కోరుచున్నాము,

# విజయభాను

## సంపాదకీయం

### కదులుతున్న ట్రంప్ పునాది

జార్జ్ ఫ్లాయిడ్ మరణానంతరం గత యాభై ఏండ్లలో ఎన్నడూ లేనంత సామాజిక అనిశ్చితి నెలకొన్నది.. అర్బన్ అమెరికా చెలరేగిపోతున్నదని, ఈ ప్రమాదం నుంచి అమెరికాను రక్షించేది తాను మాత్రమేనని ట్రంప్ ప్రచారం చేయదలుచుకున్నారు.. ట్రంప్ అంచనాలు ఎలా ఉన్నప్పటికీ ప్రస్తుతానికి మాత్రం వివిధ సర్వేలలో బిడెన్‌దే పైచేయిగా ఉన్నది. ఇంతకూ ట్రంప్ అంచనాలు తలకిందులు కావడానికి కారణాలేమిటి? ట్రంప్ మ్యాజిక్ ఎందుకు పనిచేయడం లేదన్నది ప్రశ్న..

అమెరికా పలువిధాల సంక్షోభాలు ఎదుర్కొంటున్నది. కరోనా వైరస్ విలయతాండవం చేస్తున్నది. ఆర్థిక సంక్షోభం కల్లోలం సృష్టిస్తున్నది. జార్జ్ ఫ్లాయిడ్ మరణానంతరం గత యాభై ఏండ్లలో ఎన్నడూ లేనంత సామాజిక అనిశ్చితి నెలకొన్నది. తన వ్యతిరేకతను కూడా సొమ్ము చేసుకోవడం అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు అలవాటే. ఈ సంక్షోభాలు కూడా తనకు మేలే చేస్తాయనే ధీమా ట్రంప్‌కు ఉన్నది. ఈ అనిశ్చితి తన పునాదిని మరింత గట్టి పరుస్తుందని ఆయన భావిస్తున్నారు. అర్బన్ అమెరికా చెలరేగిపోతున్నదని ఈ ప్రమాదం నుంచి అమెరికాను రక్షించేది ట్రంప్ మాత్రమేనని ప్రచారం చేయదలుచుకున్నారు. లాక్‌డౌన్ ఉండాలని కోరుతున్న డెమొక్రటిక్ పార్టీ శిష్ఠవర్గానికి వ్యతిరేకంగా అమెరికా కార్మికులు విరుచుకుపడుతారనేది ఆయన భావన. తన ప్రత్యర్థి జో బిడెన్‌ను అరాచకానికి, అల్లర్లకు, పర్యాయపదంగా ప్రజలను భావిస్తారనేది ట్రంప్ అంచనా.

ట్రంప్ అంచనాలు ఎలా ఉన్నప్పటికీ ప్రస్తుతానికి మాత్రం వివిధ సర్వేలలో బిడెన్‌దే పైచేయిగా ఉన్నది. ఇంతకూ ట్రంప్ అంచనాలు తలకిందులు కావడానికి కారణాలేమిటి? ట్రంప్ మ్యాజిక్ ఎందుకు పనిచేయడం లేదు? నేటి కోన్ ఇందుకు సంబంధించి కొన్ని విశ్లేషణలు అందించారు.

ట్రంప్ విజయానికి ప్రధానమైన పునాది తెల్ల జాతి ఓటర్లు. ఇప్పుడు ఆ తెల్ల ఓటర్లే ట్రంప్‌కు దూరమవుతున్నారు. కొద్దికాలం కిందట ట్రంప్‌కన్నా బిడెన్‌కు ఆరు పాయింట్ల ఆధిక్యం ఉండేది. ఇప్పుడది పది పాయింట్లకు పెరిగింది. కాలేజీ చదువని ఓటర్లలో ట్రంప్‌కు ఉన్న ఆధిక్యం పది పాయింట్లు తగ్గింది. 2016 ఎన్నికల్లో ఈ వర్గం ఓటర్లు భారీగా ట్రంప్ వైపు మొగ్గు చూపారు. కొద్దికాలం కిందట కూడా ఈ వర్గంలో ట్రంప్ బిడెన్ కన్నా 31 పాయింట్ల ఆధిక్యం ఉండేది. ఇప్పుడది 21 పాయింట్లకు తగ్గింది.

ఈ వర్గం ఓటర్ల మొగ్గు బిడెన్ స్థానాన్ని సుస్థిరపరుస్తున్నది. ఎందుకంటే శ్వేతజాతి పట్టభద్రులు ఇప్పటికే బిడెన్ వైపు మొగ్గు చూపుతున్నారు. 2016 ఎన్నికల్లో శ్వేతజాతి పట్టభద్రులు ట్రంప్‌కు అండగా నిలిచారు. రెండు నెలల కిందట ఈ వర్గంలో బిడెన్‌కు మద్దతు 4 పాయింట్లు ఉండేది. ఇప్పుడది 20 పాయింట్లకు చేరుకున్నది. వృద్ధులలో కూడా బిడెన్ 7 పాయింట్ల సగటు ఆధిక్యంతో కొనసాగుతున్నది. ఈ పరిణామాలు ఒకప్పుడు ఊహకందనివి. ఈ పరిణామాలన్నింటిని గమనిస్తుంటే అమెరికా సమాజమే సాంస్కృతిక పరివర్తనకు గురవుతున్నదా అనిపిస్తున్నది. పోస్ట్ స్కార్ స్కూల్ అధ్యయనం ప్రకారం చూస్తే-ఇప్పుడు సాగుతున్న నిరసనల పట్ల శ్వేతజాతి ఓటర్ల దృక్కోణం మారినట్టు కనిపిస్తున్నది. మొత్తం సమాజాన్ని పరిగణనలోకి తీసుకుంటే- ఈ నిరసన ప్రదర్శనల పట్ల ట్రంప్ వ్యవహరించిన తీరును ముప్పై ఐదు శాతం అమెరికన్ ఓటర్లే ఆమోదిస్తున్నారు. 74 శాతం మంది నిరసనలకు మద్దతునిస్తున్నారు. ఫ్లాయిడ్ మరణం నల్లజాతీయుల పట్ల పోలీసు వైఖరిని ప్రతిబింబిస్తున్నదని 69 శాతం మంది భావిస్తున్నారు.

ఇక తెల్లజాతి ఓటర్లను పరిగణిస్తే-నిరసనల పట్ల ట్రంప్ వ్యవహార సరళిని 39 శాతం మంది ఆమోదిస్తున్నారు. 57 శాతం మంది వ్యతిరేకిస్తున్నారు. 69 శాతం నిరసన ప్రదర్శకులకు అనుకూలంగా ఉన్నారు. 68 శాతం నల్లజాతీయుల పట్ల పోలీసుల వైఖరిని తప్పుబడుతున్నారు. ఈ విషయంలో విద్యావంతులకు సంబంధించి పెద్దగా తేడా లేదు. నిరసనల పట్ల ట్రంప్ వైఖరిని కాలేజీ చదువులేని తెల్లవారు కూడా వ్యతిరేకిస్తున్నారు. ఫ్లాయిడ్ హత్యను కూడా చదువుతో తేడా లేకుండా తెల్లజాతీ వారంతా ఖండిస్తున్నారు. ఫ్లాయిడ్ హత్య వ్యవస్థాగత లోపానికి సూచనగా 60 శాతం మంది భావిస్తున్నారు. 2014 నాటి శ్వేతజాతీయుల మనోభావాలతో పోలిస్తే ఇది భారీ మార్పుగా చెప్పవచ్చు. శ్వేతజాతి మహిళలలో ట్రంప్‌కు వ్యతిరేకంగా 38 శాతం మొగ్గు కనిపిస్తున్నది. నిరసన ఉద్యమకారులతో శ్వేతజాతీయులు ఏకాభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పలు ఇతర అధ్యయనాల్లో కూడా స్పష్టమైంది. దేశవ్యాప్తంగా నల్లజాతీయుల ప్రదర్శనల్లో పేద, గ్రామీణ తెల్లజాతీయులు పాల్గొంటున్నారని రియాన్ కూపర్ పరిశీలనలో వెల్లడైంది. నల్ల, తెల్ల జాతీయుల మధ్యలో ఆర్థికపరమైన వ్యత్యాసాలు భారీగా ఉన్నాయి. ఈ తేడాలు ఆగ్రహావేశాలకు కారణమవుతున్నది.

## శ్రీముఖలింగేశ్వర విలాసం శీర్షిక ఆవిష్కరణ



జలుమూరు : దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ ముఖలింగేశ్వర స్వామి వారి దివ్య చరిత్రను క్లుప్తంగా వివరిస్తూ "శ్రీముఖ లింగేశ్వర విలాసం" అనే శీర్షికను ముద్రించారు. ఈ శీర్షికను పలువురు ప్రజానా యకులు, అధికారులు, అనధికారులు చదివి స్వామి వారి చరిత్రను తెలుసుకొని వ్యాసకర్తకు అభినం దనలు తెలియజేసారు. ఈ శీర్షిక డిమాండ్ ను బట్టి మరో 1000 పుస్తకాలను ముద్రించడం జరిగింది. ఇందులో భాగంగా విశాఖపట్నం వస్తువ్యాలు శ్రీ లక్ష్మి గాయిత్రీ హాస్పిటల్ అధినేతా డాక్టర్ కాండ్రేగుల వెంకట రామ్ కుమార్ స్వామి వారి దర్శనం కొరకు శ్రీ ముఖలింగం చేరుకొని స్వామి వారిని దర్శించుకొని ఈ పుణ్యక్షేత్రం యొక్క మహత్యం తెలుసుకున్నారు. అనంతరం శ్రీ ముఖలింగేశ్వర విలాసం శీర్షికను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో విజయబాను దినపత్రిక బ్యూరోఛీఫ్ సనపల చిన్నబాబు, సోషల్ వర్కర్ నాయుడు రాజశేఖర్, ప్రధాన అర్చికులు పెద్దలింగన్న తదితరులు పాల్గొన్నారు. ఈ శీర్షికలో కళింగా సామ్రాజ్యం, కళింగా రాజులు కళింగులు గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. క్రీస్తు పూర్వం నుండీ ఉత్తరాంధ్ర విశేషాలు క్లుప్తంగా వ్రాయడం జరిగింది.

ఈ శీర్షికలు శ్రీకాకుళం కళింగా భవనం లో అందుబాటులో ఉంచడం జరుగుతుందని ఆర్.ఎం.పి బొంగు ధనుంజయుడు తెలియజేశారు.

## భారత్-చైనా ఘర్షణలను గమనిస్తున్నాం

వాషింగ్టన్: భారత్-చైనా సరిహద్దుల్లో నెలకొన్న తాజా పరిస్థితిపై అమెరికా స్పందించింది. ఇరు వర్గాల మధ్య ఘర్షణ తర్వాత నెలకొన్న వాతావరణాన్ని నిశితంగా గమనిస్తున్నామని పేర్కొంది. ఉభయ దేశాల మధ్య ఉన్న విభేదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని ఆకాంక్షిం చింది. ఈ మేరకు ఆ దేశ విదేశాంగ శాఖ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ఘర్షణలో ప్రాణాలు కోల్పోయిన 20 మంది భారత సైనికులకు సంతాపం ప్రకటించింది. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. ఇప్పటికే ఉద్రిక్తతలను తగ్గించే దిశగా ఇరు వర్గాలు చర్యలు తీసుకున్నాయని గుర్తుచేసింది. శాంతియుత వాతావరణం నెలకొనేందుకు అమెరికా తరపున కావాల్సిన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించింది. జూన్ 2న అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోదీ మధ్య జరిగిన సంభాషణలో చైనాలో నెలకొన్న సరిహద్దు ప్రతిష్టంభనపై చర్చలు జరిగిన విషయం తెలిసిందే. భారత్-చైనా సరిహద్దులో చెలరేగిన ఘర్షణలపై ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటోనియో గుటెరస్ సైతం ఆందోళన వ్యక్తం చేశారు.

## కవి సమయం

### రణతంత్రమా - ఋణతంత్రమా?

రణతంత్రం ఋణతంత్రం
గుణింపుదారుల రణతంత్రం...
గరం గరంగా వస్తుంది, వరవంగా పోతుంది
ఉన్నవాడికే ఉన్నతనం, లేనివాడికి లేమితనం
సగటు మనిషికి వెర్రితనం
పంచి యిచ్చిన ఋణతంత్రం
రణాలు పెంచిన ఋణతంత్రం
రణాలు తెచ్చిన రణతంత్రం
దీపం పథకం పెట్టిననాడే దీపాలార్పిన రణతంత్రం
భాషా భేదాల్ రుచిచూపి
కులమత భేదాల్ రగిలించి
సర్వం సమానం అంటూంనే కులాల కురుక్షేత్రం సృష్టించే...
ఆదిపదిలో ఆర్భాటం, రెండవ పదిలో యిరకాటం
మూడో పదిలో ముప్పుతిప్పలు
నాలుగో పదిలో నలుగులాటలు
అయిదో పదిలో అంతా శూన్యం
పన్నులు పెంచిన ఋణతంత్రం
సొమ్ములు మ్రింగిన ఋణతంత్రం
పేదరికాన్ని పెంచిన తంత్రం
వచ్చిందోయ్, వెళ్లిందోయి యీ తంత్రం
యంత్రాగారాలు పెట్టింది
తంత్రాగారాలు తెచ్చింది
వృత్తులు మూలన పెట్టింది
నెత్తికి చేతులు యిచ్చింది...
దగాకోరులు, దోపిడిదారులు
ధర్మరాజులైపోయారు
ధరలను పెంచుతూ దొరలైపోయారు
ఎందుకొచ్చిన యీ తంత్రం
ఎవడు మెచ్చిన తంత్రాలివి.
రణతంత్రం వచ్చిందోయ్
రుణతంత్రం యిచ్చిందోయ్
ఋణతంత్రం పెంచిందోయ్


...కవితా రచన
ప్రొ.అప్పాజి భగవాన్

## పంచాంగం

మాసం : జ్యేష్ట ; తిథి : ద్వాదశి ఉ.8.33; భరణి ఉ.8.24; రా.వ.9.24ల 11,08. | గురువారం 18-06-2020

**మేషం** : కాంట్రాక్టర్లకు అధికమైన ఒత్తిడి తప్పదు. వాహన విషయంలో సంతృప్తి కానవస్తుంది.ఖర్చులు అధికం. కోపతాపాలు అధికంగా వుంటాయి. స్త్రీలు తొందర పాటుతనం వల్ల ప్రియ తములను దూరం చేసు కుంటారు. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. **వృషభం** : దూర ప్రాంతాల నుంచి మంచి వార్తలు వింటారు. మీ ఉత్సాహాన్ని అదుపులో ఉంచుకోవటం శ్రేయస్కరం. వృత్తిపరమైన ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. **మిథునం** : మిత్రులతో ఇష్టాగోష్టి చేస్తారు. తలపెట్టిన పనులు వేగవంత మవుతాయి. ప్రైవేటు, పత్రికా సంస్థల్లో వారికి మార్పు లు వాయిదాపడతాయి. విదేశీ యత్నాలు వాయిదాపడతాయి. ప్రియమైన వ్యక్తు లను కలుసుకుంటారు. భాగస్వామికుల మాటతీరు, కదలికలను ఎంతైనా మంచిది. బ్యాంక్ వ్యవహారాలలో మెళకవ వహించండి. **కర్కాటకం** : ఆరోగ్య విషయమై తగు జాగ్రత్త అవసరం. నరముల బలహీనత, మనోధైర్యం వలన అను కున్న పనులు పూర్తి చేస్తారు. శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. **సింహం** : ప్రయాణ లాభం, ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. శు భకార్యాలపై దృష్టి పెడతారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. **కన్య** : కార్యలాభం, గృహ లాభం, శుభకార్యలాభం, మిత్రుల సహాయ సహకారాలు లభించును. విందు, వినోదాలు, దూర ప్రయాణాలు చేస్తారు. **తుల** : చక్కని వ్యాపారాలు జరుగును. నూతన వస్తు, వస్త్ర లాభం, వాహన సౌఖ్యం కలుగును. చేయు వృత్తి వ్యాపారా లయందు అనుకూలత, దైవదర్శనం కలుగును. ఉపాధ్యా యులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభి స్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు సంతృప్తిగా ఉండును. పాత రుణాలు వసూలు, శుభపరిణామాలు చోటుచేసు కుంటాయి. వ్యాపారాల్లో నిలదొక్కు కోవటానికి మరిం తగా శ్రమించవలసి ఉంటుంది. **ధనుస్సు** : బంధుమిత్రులతో విందు వినో దాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కా రం ఉంది మెళకువ వహించండి. బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మీ కృషికి తగిన ప్రతిఫలం ఉంటుంది. స్త్రీలతో అతిగా సంభాషించటం వల్ల అపార్థాలకు గురికావలసి వస్తుంది. **మకరం** : వ్యవహారానుకూలత, నూతన కార్యాములకు శ్రీకారం చుడతారు. ధైర్యంగా ముందుకు వెళతారు. నూతన పరి చయాలు వలన లాభం కలుగును. పత్రికా సంస్థలలోని వారికి పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికం. నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవుతారు. **కుంభం** : వృత్తి వ్యాపారాలు అను కూలించిననూ కోపం అధికం వలన అందరితోను విరోధాలు, మీ మాట లెక్క చేయకుండుట, శరీర అలసట, అధిక ధనవ్యయాలు, వృత్తి వ్యాపారాలు అనుకూలించి ననూ కోపం అధికం వలన అందరితోను విరోధాలు కలుగును. **మీనం** :యశోభూషణ ప్రాప్తి, నూతన పరిచయాలు లాభించును.

# సౌరాష్ట్రే సోమనాథంచ..





పరమశివుని ద్వాదశ జ్యోతిర్లింగాలలో ప్రథమస్థానంలో వున్న సోమనాథక్షేత్రం గుజరాత్‌లో వుంది. లయకారకుడు జ్యోతిర్లింగ ఆకారంలో భక్తులకు యుగయుగాల నుంచి దర్శనమిస్తూ అభయమిస్తున్నారు. అనేక దండయాత్రలకు గురైనప్పటికీ తిరిగి పునర్ నిర్మితమైన క్షేత్రమది. సిరిసంపదలతో వున్న ఈ క్షేత్రంపైకి అనేక మంది విదేశీపాలకులు దండయాత్రలు చేశారు. చంద్రునికి శాపవిముక్తి జరిగిన క్షేత్రం కాబట్టే సోమనాథక్షేత్రంగా పేరొం దింది. దక్షప్రజాపతి తన 27 కుమార్తెలను చంద్రు నికిచ్చి వివాహం చేశాడు. అయితే చంద్రుడు రోహిణితో మాత్రమే సఖ్యంగా వున్నాడని మిగిలిన భార్యలు తమ తండ్రైన దక్షప్రజాపతికి ఫిర్యాదు చేశారు. దీంతో ఆగ్రహం చెందిన ఆయన చంద్రుడు క్షయవ్యాధితో బాధపడాలని శాప మిచ్చాడు. దీంతో భూలోకంపై వచ్చిన చంద్రుడు ప్రస్తుత క్షేత్రమున్న ప్రాంతంలో శివ విగ్రహాన్ని ప్రతిష్టించి తపస్సు చేశాడు. తపస్సుకు మెచ్చిన పరమేశ్వరుడు ప్రత్యక్షమై శాపం నుంచి విముక్తి కలిగించాడు. 27 సతీమణులను సరిసమానంగా చూసుకోవాలని చంద్రునికి హితవు పలికాడు. చంద్రునికి శాపవిముక్తి జరిగిన ప్రదేశం కాబట్టి సోమనాథక్షేత్రంగా పేరొచ్చింది.

చంద్రుడికి ఈ క్షేత్రంలో శాపవిముక్తి కలిగింది. దీంతో ఆయన పరమానందభరితుడై బంగా రంతో ఆలయం నిర్మించినట్టు తెలుస్తోంది. అనంతరం రావణా సురుడు వెండితో ఆలయాన్ని నిర్మించగా, ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడు చందనపు చెక్కలతో నూతన ఆలయాన్ని నిర్మించి నట్టు పురాణాలు పేర్కొం టున్నాయి. శివపురాణం, నంది పురాణంలో పరమేశ్వ రుడు ఇలా పేర్కొంటాడు. 'అన్ని చోట్ల నేనుంటాను. పన్నెండు ప్రదే శాల్లో మాత్రం మరింత ప్రభావ వంతంగా వుంటాను' ఈ పన్నెండు ప్రదేశాలనే ద్వాదశ జ్యోతిర్లింగాలు అని పిలుస్తారు. సాక్షాత్తు ఆ లయకారకుడు ప్రత్యక్షంగా ఈ క్షేత్రాల్లో కొలువ్కెవున్నాడు. అందుకనే ఈ క్షేత్రాలు పరమపవిత్రమైనవి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో గుజరాత్‌లోని సోమనాథ ఆలయం మొదటిది. అందుకనే ఇది మహిమాన్విత క్షేత్రమైంది. సోమనాథ క్షేత్రంలో భారీ సంపద వుండటంతో అనేకసార్లు దండ యాత్రలకు గురైంది. క్రీ.శ. 1024లో గజనీ పాలకుడ్కెన మహమ్మద్ చేసిన దండయాత్రలో ఆలయం తీవ్ర నష్టానికి గురైంది. ఆ సమయం లోనే ఆలయం నుంచి ఎక్కువ సంపదను గజనీకి తరలించినట్టు చారిత్రక గ్రంథాలు వెల్లడిస్తున్నాయి. అనంతరం స్థానిక పాలకులు తిరిగి నిర్మించారు. దిల్లీ పాలకుడ్కెన అల్లావుద్దీన్ ఖిల్జీ, మొగల్ చక్రవర్తి ఔరంగజేబ్ పాలనలోనూ ఆలయంపై దాడులు జరిగాయి. జునాగఢ్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన తరువాత ఉక్కుమనిషి, భారతదేశ ప్రథమ హోంమంత్రి వల్లభాయ్‌పటేల్ ఆలయాన్ని సందర్శించి పునర్ నిర్మాణానికి ఆదేశాలిచ్చారు. 1951లో నూతన ఆలయ నిర్మాణం పూర్తయింది. భారత దేశ రాష్ట్రపతి బాబురాజేంద్రప్రసాద్ ఆలయాన్ని ప్రారం భించారు.

ఆలయాన్ని తిరిగి నిర్మించేందుకు నిధుల సేకరణ చేయకుండా కేవలం భక్తులు ఇచ్చిన విరాళాలతో నిర్మించడం విశేషం.

యుగయుగాలుగా భక్తుల కోసం కొలువ్కెవున్న సోమ నాథమూర్తి తన దివ్యశక్తితో అందరిని ఆశీర్వదిస్తుంటారు.

**సౌరాష్ట్రే సోమనాథంచ...**

ద్వాదశ జ్యోతిర్లింగ దర్శనాల్లో మొదటి లింగం సోమనాథ్‌లో వుంది. ఈ పట్టణాన్ని ప్రభాస్ పటాన్ అనికూడా పిలుస్తారు.

# కులం రంగు పులిమితే బీసీలు ఊరుకునేది లేదు

## జాతీయ బీసీ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షులు గూడూరి వెంకటేశ్వరరావు



విశాఖపట్నం : మాజీ మంత్రి అచ్చం నాయుడు ఇఎస్ఐలో జరిగిన కుంభకోణంలో దాన్ని స్కాంగా చూడాలి తప్ప దానికి కులం రంగు పూయడం సరికాదని జాతీయ బీసీ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షులు గూడూరి వెంకటేశ్వరరావు అన్నారు. విశాఖపట్నం ఎంవిపి కాలనీ లో జరిగిన బీసీలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇఎస్ఐ స్కాంలో మాజీ మంత్రి అచ్చం నాయుడు పాత్ర ఉందని ప్రాథమిక దర్యాప్తు తర్వాతే ఏసీబీ పోలీసులు ఆయనను అరెస్టు చేశారని అచ్చెన్నాయుడు అరెస్ట్ మీకు అన్యాయం అని భావిస్తే ఈ కేసులో మీ పార్టీ ద్వారా న్యాయ స్థానంలో నిరూపించుకోవాలని. దీనికి కులం రంగు పులిమితే బీసీలు ఊరు కునేది లేదని ఆయన హెచ్చరించారు. అధి కారంలో ఉన్న పుడు గుర్తుకురాని బీసీలు చంద్రబాబు నాయుడికి ఇప్పుడు గుర్తుకు వచ్చారా అని వెంకటేశ్వరరావు ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లలో కోర్టులు చెప్పినా బీసీలకు చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు న్యాయం చేయలేదని బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చంద్రబాబు వాడుకున్నా రని తెలిపారు. ఈ సమావేశంలో బీసీ ప్రజా సంక్షేమ సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా సామాజికవేత్త, రిటైర్డ్ ఆర్టీవో పిల్లి నూకరాజు ను నియామకం చేస్తున్నట్టు. అదే విధంగా జాతీయస్థాయిలో బీసీల కోసం పోరా టం చేస్తూ రాష్ట్రంలో కూడా బీసీ ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్ ఏర్పాటు చేసిన నేపథ్యంలో బీసీ ప్రజలకు ఏ విధమైన, సమాచారం కొరకైనా బీసీ ప్రజా సంక్షేమ సంఘం నాయకుల్ని సంప్రదిం చవచ్చునని, కేంద్ర ప్రభుత్వం జస్టిస్ రోహిణి కమిటీ సిఫార్సులను వెంటనే తెలియచేయాలని, దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా బీసీ కులాల వారీగా జనగణన జరగాలని, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు పెంచేందుకు బిసి బిల్లును వెంటనే ప్రవేశ పెట్టాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజాధనం కొరకు జవాబుదారీగా ఉన్న ముఖ్య మంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి హర్షం తెలుపు తున్నామని, మొట్టమొదటిసారిగా బీసీల రిజర్వేషన్లు కొరకు రాజ్యసభలో ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టిన బీసీల ఆత్మ బంధువు విజయసాయి రెడ్డికి ధన్య వాదములు తెలుపు తున్నామని జాతీయ బీసీ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షులు గూడూరి వెంకటేశ్వరరావు మీడియా ప్రతినిధులకు తెలియజేశారు. చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు వచ్చే విధంగా మరియు రాష్ట్రంలో బీసీల అందరికీ న్యాయం జరిగే విధంగా బీసీలకు ఏకష్టం వచ్చినా బీసీ ప్రజా సంక్షేమ సంఘం అందుబాటులో ఉంటుందని తెలియజేశారు.ఈ సమావేశంలో తుమ్మిడి రామ్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజారావు, విశాఖ జిల్లా అధ్యక్షులు కట్టా మల్లేశ్వరరావు తది తరులు పాల్గొన్నారు.

# పేదవాళ్ళ ఇబ్బందులను తన సొంత నిధులతో పరిష్కరించిన

## సాయిపూజా ఫౌండేషన్ ఛైర్మన్ వానపల్లి రవికుమార్



విశాఖపట్నం : 31వ వార్డు కనకల వీధి వాంబే కాలనీలో ఉన్న ఒక్కొక సమస్యలను వార్డు మాజీ కార్పొరేటర్, సాయి పూజా ఫౌండేషన్ ఛైర్మన్ వానపల్లి రవికుమార్ తన సొంత నిధులతో పనులను పూర్తి చేస్తున్నారు.

వర్షం వస్తే టెర్రస్ పైన పడిన వర్షం నీరు పైనుంచి కిందకు వస్తుంది. దాని వల్ల ఇళ్లలో ఉన్న వాళ్ళు చాలా ఇబ్బంది పడేవారు. ఈ విషయం గురించి అక్కడి ప్రజలు రవి కుమార్‌కి తెలియచేశారు. రవికుమార్ స్పందించి పేద వాళ్ల ఇబ్బందులను పరిష్కరించారు. కాలనీ వాసులు రవికుమార్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బండి సత్య నారాయణ, వార్డు కార్యదర్శి సారిపల్లి మహేష్, అట్టడా అప్పారావు, కనకరాజు, మహేష్ నాయుడు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఢిల్లీ ఆరోగ్య మంత్రి సత్యేంద్ర జైన్‌కు కరోనా




న్యూఢిల్లీ : ఢిల్లీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యేంద్ర జైన్‌కు(55) కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ జరిగింది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడడంతో ఈనెల 15న రాజీవ్ గాంధీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేరారు. తొలుత మంగళవారం నిర్వహించిన కరోనా పరీక్షల్లో నెగెటివ్ అని రిపోర్టు వచ్చింది.

అయితే ఇంకా ఆయన తీవ్ర జ్వరంతో బాధపడుతుండంతో మరోసారి కరోనా టెస్టులు నిర్వహించారు. రెండోసారి నిర్వహించిన టెస్టులో సత్యేంద్ర జైన్‌కు కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో మంత్రికి ఆక్సిజన్ అమర్చి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. మరోవైపు ఢిల్లీలో కరోనా కేసుల సంఖ్య గణనీయంగా పెరుగు తున్నాయి. కరోనా కట్టడికి కఠిన చర్యలు అమలు చేస్తున్నప్పటికీ కేసుల సంఖ్య తగ్గడం లేదు.

## కల్నల్‌కు నివాళులు అర్పించిన సైనిక్ స్కూల్ సిబ్బంది

విజయనగరం: చైనాతో జరిగిన సరిహద్దు వివాదంలో ప్రాణాలు కోల్పోయిన కల్నల్ సంతోష్ బాబుకు విజయనగరంలోని కోరుకొండ సైనిక్ స్కూల్ సిబ్బంది నివాళులు అర్పించారు. అక్కడ ఉపాధ్యాయులు మాట్లాడుతూ... సంతోష్ బాబు తమ విద్యార్థి కావడం గర్వకారణమన్నారు. కల్నల్ సంతోష్ బాబు మరణం తమను ఎంతగానో కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృత్యువుతో పోరాడుతూ కూడా సంతోష్ బాబు చైనా సేనకు దడ పుట్టించారని కొనియాడారు. సంతోష్ కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాల ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# షామియానా సప్లయర్స్‌ను ఆదుకోండి




విశాఖపట్నం : కోవిడ్-19 లాక్‌డౌన్ కారణంగా ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న షామి యానా సప్లయర్స్‌ను ఆదుకోవాలని 'ది వైజాగ్ పటం ఫంక్షన్ మెటీరియల్ ఓనర్ అసోసియేషన్' అధ్యక్ష, కార్యదర్శులు పురు షోత్తమరావు, సుబ్బారావు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలను కోరారు. బుధవారం ఓ హొటల్‌లో మీడియాతో మాట్లాడుతూ విశాఖ జిల్లా- 1500 పైగా షామియానా సప్లయర్స్‌కు సంబంధించిన షాపు కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారన్నారు. అను బంధం చెందిన వారు విశాఖ జిల్లా మొత్తంగా 30వేల మః రు. కరోనా విజృంభణ, లాక్‌డౌన్ నిబంధనల నేపథ్యంలో నిర్వహణకు ప్రభుత్వం విధించిన ఆంక్షల నేపథ్యంలో...

50 మందికి మాత్రమే అనుమతులున్న నేపథ్యంలో షామి యానా సప్లయర్స్ పై తీవ్రంగా పడింద న్నారు. దీంతో పూర్తిగా యజమానులకు, ఉపాధి కోల్పో యిన కార్మికులను, డెకరేషన్, క్యాటరింగ్ పెన్షన ర్లకు మాత్రమే ఆర్థికంగా ఆదుకోవాలని50 వేల నుండి 3 లక్షల వరకు నుండి విజయవాడ వరకు రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

## ఎన్ఆర్‌జిఎస్ పనులకు సంబంధించి

# వెలుగులోకి వచ్చిన అవినీతి ఆరోపణలు



అనంతగిరి : మండలం పైనంపాడు పంచాయతీ పరిధిలోని. ఎన్‌ఆర్‌జిఎస్ పనులకు సంబంధించి పైనంపాడు పంచాయతీ బిపిఎమ్ పాంగి ఆనందరావు. ఉపాధి హామీ కూలీల సొమ్ము అవినీతి ఆరోపణలు వెలుగులోకి. వచ్చిందని. గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కొండలరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత 2018/2019 సంవత్సరం లో ఎన్ ఆర్ జిఎస్. పనులు. చెసి చేమటా ఒడిసి పనులు. చేసిన సోమ్ము. 8 లక్షలు రూపాయలు. అవినీతి జరిగిందని తెలిపారు. వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పైనంపాడు పంచాయతీ గ్రామ సచివాలయంలో జరిగిన సమా వేశంలో అనంతగిరి మండల ఎంపీడీవో బిపిఎమ్. తో మాట్లాడుతూ. 8 లక్షలు అవినీతి జరిగింది. పొస్టు. ఆఫీసు. మొత్తం. ప్రెమెంట్ ఇచ్చారు. గాద. ప్రెమెంట్. ఎందుకు ఇవ్వడం లేదని అన్నారు.వేంటనే. ప్రెమెంట్ ఇవ్వకపోతే. క్రిమినల్ కేసు దర్యాప్తు తప్పదాని కొరరు. బిపిఎమ్ స్వాందించి. నెనైతే ప్రెమెంట్. తిసుకొని. నా దగ్గర ఉంచడం జరిగింది. ఈ. వారంలో 18 నుండి 25 తేది లోపల పేమెంట్ పూర్తి స్థాయిలో ఇవ్వగలనని. ఎంపీడీవోకి బిపిఎమ్ హామీ ఇవ్వడంతో విచారణ ముగిసింది. ఈ కార్యక్రమంలో సైబు మాలేస్ స్వామి పాల్గొన్నారు.

# ఇంటింటికి కరపత్రాలు పంపిణీ



భీమునిపట్నం : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏడాది కాల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన సంక్షేమ పథకాల సంబంధించిన కరపత్రాలను జీవీఎంసీ భీమిలి జోన్ 3 వార్డు బీజేపీ అధ్యక్షుడు లయన్ డాక్టర్ సత్తరవు వాయునందనరావు ఆధ్వర్యంలో సోమవారం నుండి కర పత్రాలు ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాయు నందనరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ రెండవసారి ప్రధాన మంత్రిగా ఏడాది కాలం పరిపాలన పూర్తి చేసి ముందుకు సాగుతూ ప్రజలకు చెరువుగా అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించి ప్రజల మన్ననలు పొందు తున్నారన్నారు. ప్రస్తుతం కరోనా వైరస్ మహ మ్మారిని కట్టడి చేసే విధంగా ప్రధాని మంత్రి చాక చక్యంగా వ్యవహరిస్తూ దేశ ప్రజలకు రక్షణ గా నిలిచారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మూడవ వార్డ్ జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్ పురోహిత్, ఎన్.జనార్దన్ రావు, పి.భ రత్ కుమార్, సిహెచ్.సుబ్బారావు, కె.రాజారావు,పి.రాజేంద్రప్రసాద్, ఎం .ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కులపై జీఓనెం.3 పై నేడు మన్యం బంద్




అనంతగిరి : మండలంలోని అనంతగిరి బొర్రా జంక్షన్ కాశీపట్నం చిలకలగెడ్డ గ్రామంలో బుధవారం ఉదయం 6 గంటల నుండే గిరిజన నాయకులు రోడ్డుపై బైఠాయించారు. తదుపరి దుకాణాలను మూయించి వాహనాలు తిరగ కుండా నిలిపివేశారు. జీఓ నెం:3 పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు గిరిజన యువత పాల్గొన్నారు. మన్యం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన హక్కుల పరిరక్షణ సమితి జేఏసీ జీవో నెంబర్ 3 రద్దు కు నిరసనగా మరియు రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని డిమాండ్ చేస్తూ ఇచ్చిన 48 గంటల నిరవధిక బంద్ ఏజెన్సీలో నిరాటకంగా అమలు జరుగు తుంది. బంద్ సందర్భంగా ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం ప్రతిష్ట బందోబస్తు నిర్వహిస్తుంది. అలాగే అత్యవసర సేవలకు ఎటువంటి విఘాతం కలగకుండా ఏజెన్సీ 11 మండలాల లోనూ ఉన్న గిరిజన హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు చర్యలు చేపడుతూ బంద్ నిరాటకంగా అమలు చేస్తూ ఉన్నారు.

జీవో నెంబర్ 3 రద్దుకు నిరసనగా గిరిజన ప్రాంత ప్రజలు అందరూ సంయుక్తంగా నిర్వ హిస్తున్న 48 గంటల బంద్ మొదటి రోజు సంపూర్ణంగా జరుగుతుంది. ఈ బంద్ నిర్వ హణకు విశేషంగా కృషి చేస్తున్న 11 మండలాల జేఏసీ సభ్యులకు నాయకులకు గిరిజన ప్రాంత ప్రజానీకం హర్షం ప్రకటిస్తుంది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దొన్ను దొర, బూరిజలక్ష్మి అంటిపర్తి బుజ్జిబాబు, తడబరిక ఆనంద్, రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## మొదటిరోజు నిరవధిక

# బంద్ సంపూర్ణం

అరకులోయ : జిఓ నెంబర్-3 రిజర్వేషన్ పునరుద్ధరణకై నిరసిస్తూ బుధవారం అరకులోయ మండల కేంద్రంలో అన్ని ప్రజా సంఘాలు ఉద్యోగ సంఘాలు అలాగే ఆదివాసి జేఏసీ. సిపిఎం రాష్ట్ర నాయకులు కిల్లో సురేంద్ర. మద్దతు పలికారు 6 గంటల నుండి సాయంత్రం వరకు ఏజెన్సీ ప్రాంతంలో అన్ని సంఘాల నాయకులు ప్రధాన రహదారి వద్ద ఎటువంటి వాహనాలు రాక పోకలు జరగకుండా మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో అన్ని ప్రజాసంఘాల నాయకులు ఉద్యోగ సంఘాలు పాల్గొన్నారు.

## గవరవరంలో పశుగ్రాసంపై

# రైతులకు అవగాహన కార్యక్రమం



పశు గ్రాస రకాలు పోస్టరు ఆవిష్కరిస్తున్న గవరవరం పశు వైద్యాధికారి డాక్టర్ టి. ప్రశాంత్ కుమార్

చోడవరం : మండలంలోని గవరవరం పశువైద్య కేంద్రంలో పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో భాగంగా రైతులకు పశుగ్రాసంపై బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డి పెంపకం, దానివలన రైతులకు కలిగే లాభాలు తదితర వాటిపై వివరించారు. అనంతరం గొర్రెలు, మేకల పెంపకందార్లుకు ఆరోగ్య కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.కె. ఇన్‌చార్జిటి.మల్లిఖార్జునరావు, అగ్రి కల్చరల్ అసిస్టెంట్ ప్రియాంక, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



విచారిస్తున్న ఎస్ఐ లక్ష్మీనారాయణ, మునాఫ్‌లు



మృతుడు దేముడు(ఫైల్)

చోడవరం : చోడవరం పట్టణ శివారు గాంధీ గ్రామం సిటిజన్ కోలనీలో విద్యుత్ షాక్ తగిలి మూనూరు దేముడు(74)అనే వృద్దుడు మృతి చెందాడు.

బుధవారం ఉదయం ఇంటి మేడపైన ఉన్న నేరేడు చెట్టు కొమ్మ తొలగిస్తున్న సమయంలో పక్కనే ఉన్న విధ్యుత్ వైర్లుకు తగిలి షాక్‌కు గురయ్యాడు.

ఈ ప్రమాదంలో అతని కుడిచేయి కాలడంతో పాటు విద్యుత్ ఘాతానికి గురికావడంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్.ఐ లక్ష్మీనారాయణ, మరో ఎస్.ఐ, ఎస్.ఏ మునాఫ్ సిబ్బందితో కలసి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు తెలుసు కుని కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టు మార్టంకు తరలించారు. మృతునికకి భాందేద దేముడమ్మ, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి

## రూ.1,08,000/- విరాళం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్య నారా యణ స్వామివారి సన్నిధి నందు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి విశాఖపట్నం మాధవదార గ్రామానికి చెందిన ఎ.యస్.మూర్తి రూ.1,08, 000/- విరాళమును దేవస్థానం కార్య నిర్వహణాధికారి వి.త్రినాధరావు కు అందజేసి దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరము చైత్ర శుద్ధ ద్వాదశి రోజున ఎ.రాధారాణి పేరున అన్నదానం జరిపించ వలసినదిగా కోరారు.

ఈ సందర్భంగా దాతలను ఈవో అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రమేష్ బాబు పాల్గొన్నారు.

# తాగునీరు పైపులైనులు పరిశీలన



కాకినాడ : నగరపాలక సంస్థ కమిషనరు స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఐ.ఏ.ఎస్, వారు బుధవారం నగరపాలకసంస్థ పరిధిలో స్థానిక రమణయ్యపేట ప్రాంతంలో పారిశుధ్యం మరియు 1వ వార్డు , 3వ వార్డు లోని త్రాగునీరు పైపులైనులును పరిశీలించినారు. త్రాగునీరు యొక్క ప్రెషర్ కొన్ని ప్రాంతంలలో తక్కువగా ఉండుట గమనించి సంబంధిత సిబ్బందికి సదరు విషయమును తెలిపి సరి చేయ వలసినదిగా ఆదేశించినారు.అదేవిధంగా రోడ్డుపై నున్న భవన నిర్మాణ మెటీరియల్ ను రోడ్డుపై నుండి తీసివేయవలసినదిగా తెలిపినారు. తదుపరి స్థానిక సాంబమూర్తి నగర్ బ్రిడ్జి క్రింద ఉన్న మహమ్మదీయుల స్మశానంలో సరిపడు కనీస సదుపాయాలు లేవని మహమ్మదీయుల ప్రతినిధులు తెలిపిన మీదట సదరు స్మశాన వాటికను సందర్శించినారు.అందుపై వారికి కావలసిన సదుపాయాలు కల్పించుటకు గాను నిధులు లభ్యతను అనుసరించి తగు చర్యలు చేపట్టబడునని తెలిపినారు. అదేవిధంగా ఈరోజు కూడా నగర ప్రధాన సమస్యలలో ఒకటి అయిన పందుల నగర సంచారం అరికట్టుటలో భాగంగా విశాఖపట్నం కు చెందిన పందులు పట్టుకొనే వారితో నగరపాలక సంస్థ పరిధిలో పలు ప్రాంతములలో షుమారు 338 పందులను పట్టి నగరం వెలుపలికి వాటిని తరలించే కార్యక్రమం చేపట్టినారని ప్రజారోగ్యవిభాగం శానిటరీ సూపర్ వైజర్ ఎస్.కె.జిలాని తెలిపినారు. సదరు పందుల సంచారం పై ప్రజలు తగు సామాచారం ప్రజారోగ్యవిభాగం వారికి అందించుటకు గాను ప్రత్యేకంగా స్మార్ట్ సిటి నిధులతో ఏర్పాటు చేసిన ఎల్.ఈ.డి. స్క్రీన్ ల ద్వారా ప్రచారం మరియు పందుల సంచార ప్రాంతం సామాచారం తెలుపుటకు గాను ఒక ప్రత్యేక ఫోన్ నంబరును (18004 250325) ప్రదర్శించుట చేసి నారని తద్వారా ప్రజలు వారి వారి ప్రాంతములలో పందుల సంచా రం వల్ల ఇబ్బందులు ఎదుర్కోకుండా సామాచారం ను అధికారు లకు అందించుట జరుగునని తెలిపినారు. ఈ పర్యటనలో కమిషనర్ వారితో పాటు ఆయా వార్డుల శానిటరీ కార్యదర్శులు, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



అడబాల రత్న ప్రసాద్, బాపిరాజు,రాఘవరావు తదితరులు పాల్గొన్నారు

కాకినాడ రూరల్ : పరిసరాల అపరిశుభ్రత వల్ల దోమలు వృద్ధి చెంది వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని డా.అడ్డాల సత్యనారాయణ అన్నారు.రమణయ్యపేటలో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవం భాగంగా జరిగిన ఆరోగ్య అవగాహన సదస్సును ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మలేరియా రోగికి విపరీతమైన తలనొప్పి రావడంతోపాటు వాంతులు కూడా అవుతాయన్నారు. అశ్రద్ధ చేయకుండా వైద్యుడిని సంప్రదించాలన్నారు. ఇంటి పరిసరాల్లో చెత్తా చెదారం, మురుగు నీరు లేకుండా శుభ్రం చేసుకోవాని డా.అడ్డాల తెలిపారు. ఈ కార్యక్రమంలో

## అన్నవరం దేవస్థానంనకు వైవిఆర్ మెడివిజన్ ప్రైవేటు లి..వారిచే

# 100 పిపిఇ కిట్లు పంపిణీ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యా క్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానంనకు హైదరా బాదుకు చెందిన వైవిఆర్ మెడివిజన్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ వారు...

కరోనా వైరస్ సోకకుండా ఉపయోగిచే 100 పిపిఇ కిట్లును దేవస్థానం కార్య నిర్వహణాధికారి వి.త్రినాధ రావు కు డొనేషన్ గా అందజేశారు.



**గ్రేటర్ విశాఖ 33వార్డ్ వెంకటేశ్వర మెట్ట ఏరియా లో నివసిస్తున్న ఫర్వీన్ బేగం భర్త కు కళ్ళు ఆపరేషన్ నిమిత్తం మార్చి 2019 లో సి.ఎం. రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.14,000/- సహాయంతో పాటు మందుల ఖర్చుల నిమిత్తం రూ.7,000/-లు ఆర్థిక సహాయం చేయటం జరిగింది. ఈయన ఫిబ్రవరి'2020 లో ట్రైన్ ఆక్సిడెంట్ లో చనిపోయిన కారణంగా మరియు (కోవిడ్-19) కరోనా వల్ల ఆ కుటుంభం జీవనోపాధిలేక ఇబ్బంది పడుతున్నారని కంప్లైంట్ నెంబర్ (డయల్ యువర్ ఎమ్మెల్యే ఫోన్ నెంబర్)కు ఫోన్ చేయగానే వెంటనే స్పందించి ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించిన విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు మరియు విశాఖ టీడీపీ అర్బన్ జిల్లా అధ్యక్షులు వాసుపల్లి గణేష్‌కుమార్.**

# ప్రభుత్వ పథకాలు అందటం లేదని ఎంపీకి వినతి



కొయ్యూరు : కొయ్యూరు రామరాజుపాలెం, పెదమాకవరం గ్రామాల మధ్యలో కొన్ని సంవత్సరాలుగా పివిటిజిఎల్‌యు ఆదివాసీ గిరిజనులు నిరసిస్తున్నారి, వీరికి నేటికి రేషన్ కార్డు, పింఛన్, ప్రభుత్వం పథకాలు అందటం లేదని బుధవారం అరకు ఎంపి గొడ్డేటి మాధవికి వినతిపత్రం అందజేశారు. గతంలో ఎన్నో పై ప్రభు త్వాలు మారినా నేటికి కూడా మాకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడం లేదని అందులో పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ ఉన్నత అధికారులతో మాట్లాడే రేషన్ కార్డు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గొడ్డేటి మహేష్ కూడా ఉన్నారు.

# కరోనా వ్యాధి వ్యాప్తి నియంత్రణకు జాగ్రత్తలు పాటించండి

## విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐ.పి.ఎస్





విజయనగరం : కరోనా వ్యాధి వ్యాప్తిని నియంత్రించేందుకు ప్రతికూల పరిస్థితుల్లో విధులు నిర్వహించే పోలీసులు, వారి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, బుధవారం అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయ ఉద్యోగులు, పోలీసులు, వారి కుటుంబాలకు 'కరోనాపై అవగాహన సదస్సు'ను నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు జిల్లా ఎస్పీ బి.రాజకుమారి ముఖ్య అతిధిగా హాజరై, మాట్లాడుతూ - కరోనా నియంత్రణకు పోలీసు ఉద్యోగులు ఎంతో అంకిత భావంతో, ప్రతికూల పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్నారని, వారంతా తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలన్నారు. పోలీసు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, జిల్లా పోలీసు కార్యాలయ ఉద్యోగులు ఎటువంటి అలక్ష్యం చేయకుండా వ్యక్తుల మధ్య భౌతిక దూరం పాటించే విధంగాను, తప్పనిసరిగా మాస్క్ ధరించే విధంగాను, చేతులను తరుచూ సబ్బుతో శుభ్రం చేసుకొనే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కోవిడ్ 19 నియంత్రణ చర్యల్లో భాగంగా ఇతర దేశాల నుండి మన ప్రాంతాలకు వచ్చిన వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి, వారిని నియంత్రించామన్నారు. కోవిడ్ వైరస్ వ్యాప్తిని నివారించేందుకు పోలీసు సిబ్బంది, అధికారులు, స్వీయ నియంత్రణ, స్వీయ క్రమశిక్షణ, పరిశుభ్రత పాటించాలన్నారు. కరోనా వైరస్, శ్వాస సంబంధిత అవయవాలపై ఎక్కువ ప్రభావం చూపిస్తుంది కాబట్టి, ఊపిరితిత్తులు, కిడ్నీ, కాలేయం, మధుమేహం, ఆస్తమా వ్యాధులతో బాధపడుతున్న వారిపై ఎక్కువ ప్రభావం చూపిస్తుందన్నారు. కావున, ఆయా వ్యాధులతో బాధపడుతున్నవారు, వారి ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధవహించాలని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవడం, సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం, వ్యాధి నిరోధక శక్తిని పెంచుకొనేందుకు వ్యాయామం చేయాలన్నారు. ప్రతిరోజూ ఉదయం ఒక గంటపాటు యోగా, మెడిటేషన్, బ్రిస్క్ వాకింగ్, ఏరోబిక్స్, వ్యాయామం చేయడం ద్వారా శ్వాసకోశ సంబంధిత వ్యాధుల నుండి రక్షణ పొందువచ్చునని జిల్లా ఎస్పీ బి. రాజకుమారి అన్నారు. ప్రభుత్వ కేంద్ర ఆసుపత్రి వైద్యులు డా॥ సిహెచ్. శ్రీకాంత్ మాట్లాడుతూ కరోనా వైరస్ నియంత్రణకు పోలీసుశాఖ సిబ్బంది విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రజలకు సమీపంలో మెలగాల్సి వస్తుందని, విధుల నుండి ఇంటికి వెళ్ళగానే నేరుగా ఇంటిలోనికి ప్రవేశించకుండా, వేడినీటితో స్నానం చేసి, బట్టలను డిటర్జెంటుతో శుభ్రపర్చు కోవాలన్నారు. ఇతర రకాల వ్యాధులతో బాధపడుతున్న వారిపై కరోనా వైరస్ ఎక్కువ ప్రభావం చూపుతుందని, వైద్యుల సలహా మేరకు మందులు వాడి వ్యాధులను నియంత్రణలో ఉంచుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసుకొని, వ్యాధి నిరోధకశక్తిని పెంచుకోవాలన్నారు. కరోనా లక్షణాలు, దగ్గు, గొంతునొప్పి, జ్వరం, జలుబు వంటివి రాగానే అశ్రద్ధ చేయకుండావెంటనే కరోనా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పోలీసు సిబ్బంది, కుటుంబ సభ్యులు ఆరోగ్యపరమైన సందేహాలను డా॥ శ్రీకాంత్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, ఎస్బీ డిఎస్పీ సిఎం నాయుడు, డిపిఒ ఎఓ జి. వెంకటరావు, డిపిఓ పర్యవేక్షకులు శ్రీనివాసరావు, గోపీనాథ్, సుధీర్, ప్రభాకర్, ఎస్బీ సిఐ జి. రాంబాబు, ఆర్ఐలు శ్రీహరి రావు, టివిఆర్‌కె కుమార్, రమేష్ కుమార్, బి.రమణమూర్తి, పోలీసు కార్యాలయ ఉద్యోగులు, పోలీసు కుటుంబాలు పాల్గొన్నాయి.

## కరోనా వలన ఉపాధి కోల్పోయిన పేదలందరికీ

# నెలకు రూ.7,500 రూపాయలు ఇవ్వాలి

## సచివాలయవద్ద, మున్సిపల్ కార్యాలయం ఎదుట సీపీఎం ధర్నా




పెద్దాపురం : కరోనా వలన ఉపాధి కోల్పోయిన పేదలందరికీ నెలకు రూ.7,500 రూపాయల నగదు, నెలకు 10 కేజీల బియ్యం, ఉపాధి హామీలో పని సంవత్సరంలో 200 రోజులు కల్పించాలని కోరుతూ సిపిఎం పెద్దాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో సచివాలయాలు, మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మహాత్మాగాంధీ 14,15 వార్డుల వద్ద సిరిపురపు శ్రీనివాస్, 16,17 సచివాలయాల వద్ద కూనిరెడ్డి అప్పన్న, 18,19 వార్డుల సచివాలయం వద్ద కూనిరెడ్డి అరుణ, 20.21 వార్డుల సచివాలయం వద్ద నీలపాల సూరిబాబు, చంద్రమాంపల్లి సచివాలయం వద్ద రూరల్ శాఖ కార్యదర్శి కేదారి నాగు ధర్నాలకు నాయకత్వ వహించారు. అనంతరం సచివాలయ కార్యదర్శులకు మెమ్మోరాండం అందజేసారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నాకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎమ్.వీరలక్ష్మీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వీరలక్ష్మీ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మార్చి 24 న 4 గంటల వ్యవధిలోనే లాక్ డౌన్ విధించిందని, . దీనితో కోట్లాది మంది వలస కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, మద్యతరగతి ప్రజానీకం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. . చేతివృత్తులు చితికిపోయని, భవన నిర్మాణ కార్మికులు పనులు కోల్పోయారని, . కానీ కేంద్ర ప్రభుత్వం పేదలను ఆదుకోవడం కంటే కార్పొరేట్ కంపెనీలను ఆదుకోవడానికే ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో వైఫల్యం చెందిందని, కావున కరోనా వలన నష్టపోయిన ప్రజలందరికీ న్యాయం చేయాల్సిన బాద్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.

ప్రతి కుటుంబానికి నెలకు రూ.7,500 లు చొప్పున 6 నెలల పాటు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని, ప్రతి మనిషికి నెలకు 10 కేజీలు చొప్పున బియ్యం, ఇతర కిరాణా సరుకులు 6 నెలల పాటు ఉచితంగా ఇవ్వాలని, ఉపాధి హామీ పథకంలో ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని, పట్టణ ప్రాంతంలో కూడా ఉపాధి హామీ పథకాన్ని కూడా అమలు చేయాలని, కార్మిక చట్టాలను రద్దు చేయ్యకూడగని, నిరుద్యోగ భృతి ప్రకటించిన అమలు చేయాలని, జాతీయ సంపదను కొల్లగొట్టే ప్రైవేటీకరణ ఆపాలని, ఇసుకను ప్రజలందరికీ అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేసారు. ధర్నా అనంతరం మున్సిపల్ మేనేజర్ నాగేశ్వరరావుకు డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నెక్కల నరసింహమూర్తి, దారపురెడ్డి సత్యనారాయణ, దారపురెడ్డి కృష్ణ, గడిగట్ల సత్తిబాబు, ఆర్.వీర్రాజు, ఎస్.బంగార్రాజు, దాకమర్రి ఏడుకొండలు, గరగపాటి పెంటయ్య, కరక సుబ్బలక్ష్మి, గాడి సత్యవతి, మహపాతిన రాంబాబు, డి.క్రాంతి కుమార్, శ్రావిక, పూజిత, డి.సత్యవతి, హేమ చంద్రమాంపల్లిలో మాగాపు నాగు, మంతెన సత్తిబాబు, దేవాడ పాపేశ్వరరావు, రేలంగి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర ఆధ్వర్యంలో

# భారత్ చైనా సరిహద్దులో వీర మరణం పొందిన జవాన్లకు నివాళులు



విశాఖపట్నం : పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎం.రవీంద్ర ఆధ్వర్యంలో బీచ్ రోడ్ లో ఉన్న విక్టరీ ఎట్ సీ వద్ద భారత్ చైనా సరిహద్దులో వీర మరణం పొందిన జవాన్లకు నివాళులు అర్పించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎం.రవీంద్ర మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన గాల్వాన్ లోయలో చైనా లిబరేషన్ ఆర్మీతో జరిగిన ఘర్షణలో 20 మంది భారత సైనికులు చనిపోయారని, వారిలో తెలంగాణలోని సూర్యాపేటకు చెందిన కల్నల్ సంతోష్ బాబు కూడా వీరమరణం పొందారని అన్నారు. మరోవైపు గాల్వాన్ ర్యాలీలో చైనా పీపుల్ లిబరేషన్ ఆర్మీతో జరిగిన ఘర్షణలో అమరులైన జవాన్లకు నివాళి అర్పించారు. చైనా యొక్క దుందుడుకు చర్యలకు ధీటుగా భారత సైన్యం కూడా వీరోచితంగా పోరాడి వారి సైనికులను కూడా మట్టుబెట్టారని తెలిపారు. చైనా యొక్క తీరును తాను ఖండిస్తున్నానని, చైనాలో తయారైన ఎటువంటి ఉత్పత్తులైన మన దేశంలో బహిష్కరించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం మాజీ ఎంపీ డా.కంభంపాటి హరిబాబు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సాగి కాశీవిశ్వనాథ రాజు, జాతీయ కార్యవర్గ సభ్యులు కేతినేని సురేంద్ర మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి.వి.సత్య నారాయణ, ప్రసాద్, కిరణ్ బావిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభ్యున్నతి కోసం వైసీపీ ప్రభుత్వం కట్టుబడి ఉంది : అరకు ఎంపీ మాధవి



కొయ్యూరు : గిరిజనుల అభ్యున్నతి కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడు కట్టుబడి ఉంటుందని అరకు ఎంపి గొడ్డేటి మాధవి అన్నారు. మన్యం బంద్‌లో భాగంగా ర్యాలీగా కొయ్యూరు మండలం లోని అరకు ఎంపి మాధవి నివాసానికి చేరుకున్న జేఏసీ నాయకులకు మూడు నెలల క్రితమే ముఖ్యమంత్రి దృష్టికి జీవో నెంబర్ 3 విషయాన్ని తీసుకెళ్లి నట్టు ఎంపి తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే న్యాయ పోరాటానికి మద్దతుగా అడ్వైజరీ కమిటీని నియమిస్తూ గిరిజన హక్కులను సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించిన విషయం మనందరికీ తెలిసిందేనని ఎంపి తెలిపారు. నిన్న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఈ విషయంపైనే రాష్ట్ర గిరిజన శాసనసభ్యులు కూడా ముఖ్యమంత్రితో చర్చించారని తెలిపారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో జీవో నెంబర్ 3 పై పార్లమెంట్‌లో లేవనెత్తి న్యాయం జరిగే విధంగా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాల్లో స్థానిక ఎన్నికల్లో నూటికి నూరు శాతం గిరిజనులే పోటీచేయాలని రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని, గిరిజన ప్రాంతాల్లో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, గిరిజన యూనివర్సిటీ మరియు గిరిజన కళాశాల నిర్మాణాలు ఇలా అన్ని విధాలుగా గిరిజనల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

# సమాజం పట్ల సానుకూల దృక్పథాన్ని కలిగి ఉండాలి

## వీధి బాల బాలికలకు జీవన నైపుణ్యాల శిక్షణా శిబిరం



పిల్లలకు వివిధ రంగాల్లో నైపుణ్యం కలిగిన కార్యకర్తలచే రెండు నెలలు ఈ శిక్షణా శిబిరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ కెమిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు బగ్గాం. శ్రీనివాసరావు మాట్లాడుతూ కరోనా పాండమిక్ వలన బాలలు అత్యధిక విద్యా సమయం కోల్పోయిన వీధి బాలలకు నిర్లక్ష్యంగా వదిలేస్తే వారు చెడు పట్ల ఆకర్షితులయ్యే ప్రమాదముందని, వారిలో నైపుణ్యాలను పెంపొందించటం వలన వారిలో విద్యా వికాసం కలిగించి, సమాజం పట్ల సానుకూల దృక్పథాన్ని కలుగుతుందన్నారు.

పాఠశాలలు ప్రారంభమైనప్పటికి వారు సంసిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా బాలలకు నైపుణ్యాలను పెంచే మెటీరియల్ బుక్స్ మరియు మాస్కులు , శానిటైజర్స్ పిల్లలకు పంపిణీ చేశారు. ఈ బృహత్తర కార్యక్రమంలో బెల్లాల సతీష్‌కుమార్, కిరణ్ కుమార్, యు.వి.సి.టి. ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సి.హెచ్. రవి విక్రమ్, పెంచలయ్య, నవ్య, తదితరులు పాల్గొని చేయూతనిచ్చారు.



విశాఖ సిటీ : కంచరపాలెం రామ్మూర్తిపంతులు పేట బ్రిడ్జి క్రింద తలదాచు కుంటున్న నిరుపేదలకు గత 3 నెలలుగా పవర్ స్వచ్ఛంద సంస్థ మరియు విశాఖ కెమిస్ట్స్ సొసైటీ ప్రతినిధులు ఎంతగానో వారి అభివృద్ధి కొరకు క్రృషి చేస్తున్నారు. వీధి బాలలో జీవన నైపుణ్యాలను పెంచే శిక్షణ శిబిరం ప్రారంభించడమైనది. పవర్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి అబ్దుల్ రఖీబ్ మాట్లాడుతూ పిల్లలలో స్రృజనను వెలికి తీయడం వలన వారు అభివృద్ధి చెందుతారన్నారు.

# ఉపాధి కోల్పోయిన ప్రతి కుటుంబానికి 10వేల ఆర్ధిక సాయం చేయాలి




ఆందోళన చేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

గొలుగొండ : లాక్ డౌన్ సమయంలో ఉపాధి కోల్పోయిన ప్రతి కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని కోరుతూ అఖిలభారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జాతీయ సమితి పిలుపు మేరకు నిరసన కార్యక్రమం గొలుగొండ మండలం కేడిపేట విప్లవీరుడు అల్లూరి సీతారామరాజు పార్కులో బుధవారం చేపట్టడం జరిగిందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి.రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్ జాతీయం చేసి కరోనా మహమ్మరిని నివారించాలన్నారు. తక్షణమే ఆంధ్రప్రదేశ్‌లో మద్యంవిక్రయాలు నిషేధించాలన్నారు. ఆల్ ఇండియా మెడికల్ అడ్మిషన్లు ఓబీసీలకు 27 శాతం సీట్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్టు అమలు తీసుకొని రావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

అదే విధంగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన అటువంటి బిల్లులో యువజన రంగానికి తీరని లోటు జరిగిందని వారన్నారు.అదే విధంగా నిరంతరం ప్రపంచంలో ఏం జరుగుతుందనేటువంటి ప్రతి అంశాన్ని ప్రజలకు తెలుపుతున్న అటువంటి విలేకరులకు రూ.20వేలు ప్రకటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సమస్యలు తక్షణమే పరిష్క రించకపోతే ప్రజాప్రతినిధుల కార్యాలయాలు ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మేకా భాస్కర్, పి.బాలరాజు, ఎం.లక్ష్మి, జి.శివ పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా కొనసాగుతున్న ఎస్ఈబి దాడులు

## - స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంటు బ్యూరో అదనపు ఎస్పీ ఎన్.శ్రీదేవీరావు



విజయనగరం : స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంటు బ్యూరో ఆధ్వర్యంలో జిల్లాలో నెల్లిమర్ల, తెర్లాం, ఆంధ్ర, గంట్యాడ, పార్వతీపురం రూరల్, పాచిపెంట, మక్కువ, పార్వతీపురం టౌను, ఎస్.కోట, ఎల్.కోట పోలీసు స్టేషన్ల పరిధిలో దాడులు నిర్వహించి 72 టన్నుల ఇసుక అక్రమ నిల్వలు, అక్రమంగా ఇసుక తరలిస్తున్న 02 ఇసుక ట్రాక్టర్లు, 678 నాటు సారా పాకెట్లు, 44 క్వార్టరు బాటిల్లు మద్యం అక్రమ నిల్వలు, రూ.10,460/- విలువ చేసే ఖైనీ, గుట్కాలు, 10 1/2 కిలోల గంజాయి పట్టు కొన్నట్లుగా ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీరావు బుదవారం తెలిపారు. విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీమతి బి.రాజకుమారి ఆదేశాలతో ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్.శ్రీదేవీరావు ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు, ఎస్.ఈ.బి సిబ్బందితో దాడులు నిర్వహించినట్లుగా ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీరావు తెలిపారు. నెల్లిమర్ల పి.ఎస్ పరిధిలో 72 టన్నుల ఇసుక అక్రమ నిల్వలు స్వాధీనం చేసుకొని 5గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినారు. తెర్లాం పి.ఎస్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 02 ఇసుక ట్రాక్టర్లును స్వాధీనం చేసుకొని, ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినారు. ఆంధ్ర పి.ఎస్ పరిధిలో 08 క్వార్టరు బాటిల్లు మద్యం ఒక వ్యక్తి నుండి స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు. గంట్యాడ పి.ఎస్ పరిధిలో కొర్లాం జంక్షన్ వద్ద బెల్టుషాపుపై దాడిచేసి 10 క్వార్టరు బాటిల్లు మద్యం ఒక వ్యక్తి నుండి స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు. పార్వతీపురం రూరల్ పి.ఎస్ పరిధిలో 26 క్వార్టరు బాటిల్లు మద్యం స్వాధీనం చేసుకొని, ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినారు. పాచిపెంట పి.ఎస్ పరిధిలో 480 పాకెట్లు నాటు సారా స్వాధీనం చేసుకొని, ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని, కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినారు. మక్కువ పి.ఎస్ పరిధిలో 150 పాకెట్లు నాటు సారా స్వాధీనం చేసుకొని, ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని, కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినారు. పార్వతీపురం టౌను పి.ఎస్ పరిధిలో 48 నాటు సారా పాకెట్లు స్వాధీనం చేసుకొని, ఒక వ్యక్తిని అదుపు లోనికి తీసుకొని, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినారు.

ఎస్.కోట పి.ఎస్ పరిధిలో ముగ్గురు వ్యక్తులనుండి 6 కిలోల గంజాయి, ఒక కారు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు. ఎల్.కోట పి.ఎస్ పరిధిలో ముగ్గురు వ్యక్తులనుండి 4 1/2 కిలోల గంజాయి, ఒక మోటారు సైకిలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు. సీతానగరం పి.ఎస్ పరిధిలో రూ. 10,460/-లు విలువ చేసే ఖైనీ గుట్కాలు స్వాధీనం చేసుకొని, ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు. ఈ దాడుల్లో ఎస్ఈబి అధికారులు, సిబ్బంది మరియు స్థానిక పోలీసులు, పాల్గన్నారని ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీరావు తెలిపారు.

# మలేరియా, డెంగీ వ్యాధులు కోసం అవగాహనా కార్యక్రమం



విశాఖపట్నం : జీవీఎంసీ 28 వార్డ్ వెంకటేశ్వర మెట్ట సచివాలయం లో మలేరియా, డెంగి వ్యాధులు కోసం అవగాహనా కార్యక్రమం నిర్వహించి నివారణకు మార్గాలు, జాగ్రత్తలు వార్డ్ సెక్రెటరీలకు శానిటేషన్ సిబ్బంది వివరించారు ఈ కార్యక్రమం లో వార్డ్ స్పెషల్ ఆఫీసర్ పార్వతి గారు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ కాశీరావు పాల్గొని పరిసరాల పట్ల శుభ్రత తో ఉండేటట్లు ప్రజలకు అవగాహన కల్పించి వ్యాధులు రాకుండా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ వార్డ్ ప్రెసిడెంట్ రంధి గోపి కృష్ణ, పచ్చిరిపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

# పాడిరైతులకు అండగా హెరిటేజ్ డెయిరీ



అచ్యుతాపురం : పాడి రైతులకు అండగా హెరిటేజ్ డెయిరీ ఉంటుందని అచ్యుతాపురం హెరిటేజ్ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు. బుదవారం మండలంలో వెదురువాడ శివారు రాజుగారి తోడూరులో హెరిటేజ్ పాడిరైతులు 41 మందికి కరోనా బోనస్ పంపిణీ చేసారు.హెరిటేజ్ పాడి రైతుల పిల్లలకు ఉపకార వేతనాలు అందిస్తామన్నారు. అలాగే సహజ మరణానికి 50 వేలు, ప్రమాదవసాత్తు మరణిస్తే 2 లక్షల రూపాయలు అంధజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బి.సాయిరాజు, జి.గోవింద, కె.శ్రీనువాసరాజు, ఆర్.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# అరకు ఎంపీ దంపతులకు ఘన సన్మానం



కొయ్యూరు : అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి, భర్త శివప్రసాద్‌లకు బుధవారం గజమాలతో సన్మానించారు. అతి చిన్న వయసులో పార్లమెంట్‌కు వెళ్లడం, రెండు లక్షలకు పైగా మెజార్టీ గెలుపొందారు. నేటికి ఏడాది కాలం పూర్తి అయినందున వైసిపి ఎంపిటిసి అభ్యర్థి అప్పారావు ఘనంగా సన్మానించారు. మాజీ ఎంపిటిసి సూరిబాబు ఎంపీ స్వగ్రామం శరభన్నపాలెంలో సన్మానించారు.

గిరిజన ప్రాంత అభివృద్ధికి మరింత కఅషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొయ్యూరులో బంద్ సంపూర్ణం



కొయ్యూరు : జిఒ నెంబర్ 3ను ప్రభుత్వం పునరుద్ధరించే విదంగా సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం చేపట్టిన మన్యం బంద్‌ను కొయ్యూరులో సంపూర్ణంగా నిర్వహించారు. మండల కేంద్రంలో దుకాణాలు ప్రైవేటు వాహనాలు వ్యాపారులు సంపూర్ణంగా మద్దతు తెలిపారు. మర్రిపాలెం చెక్‌పోస్టు వద్ద గిరిజన సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. జిఒ నెంబరు 3 పునరుద్ధరించే వరకు ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయుకులు వై.అప్పలనాయుడు, ఎస్.సూరిబాబు, ఎం.బూరుగులయ్య, గుండిగెడ్డ లక్ష్మణ్, కాకర గంగరాజు, కాకర చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్ఛా ఫౌండేషన్ విద్యార్థులకు మురళీ చేయూత



అచ్యుతాపురం : వడిశల మురళీ, ఉదయ్ దంపతుల పెళ్ళి రోజు సందర్భంగా కొండకర్ల ఆవకు సమీపంలో గల ఇఛ్ఛా ఫౌండేషన్‌లో విధ్యార్ధులకు మాస్కులు, రగ్గులు, కాయగూరలు, పల్లు, నిత్యవసరాలు కర్రి వెంకట రమణ చేతుల మీదుగా పంపిణీ చేసారు. అలాగే కేక్ కటింగ్ చేసి పిల్లలకు చాక్లెట్లు పంచారు. ఈ కార్యక్రమంలో జగదీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నిధి గొల్లకు వంశపారంపర్యం హక్కును కల్పించడం ఆనందంగా వుంది

### - మన్యాల శ్రీనివాస్



విశాఖపట్నం : తిరుమల తిరుపతి దేవస్థానంలో సన్నిధి గొల్లకు వంశపారంపర్యం హక్కును కలిపిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదం తెలపడం ఎంతో హర్షించదగ్గ విషయమని రాష్ట్ర కార్యదర్శి యువజన విభాగం మరియు 29వ వార్డు ఎక్స్ ప్రెసిడెంట్ (వైస్సార్సీపీ) మన్యాల శ్రీనివాస్ యాదవ్ హర్షం వ్యక్తం చేసారు. వంశపారంపర్య హక్కు కలిపిస్తూ ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సీఎం జగన్‌మోహన్ రెడ్డి యాదవుల మనుసులో చిర స్థాయిగా నిలిచి పోవడమే కాకుండా దేవుడిలా యాదవుల గుండెల్లో ఉంటారు. ఎంతో కాలంగా పరిష్కరానికి నోచుకోని ఈ సమస్యను పరిష్కరించినందుకు సీఎం వైస్ జగన్ మోహన్ రెడ్డికి మన్యాల శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమస్యను గత ప్రభుత్వాలు తుంగలోకి తొక్కడమే కాకుండా యాదవ జాతికి అన్యాయం చేశారు.

# ఏరియా ఆసుపత్రి గా నరసన్నపేట సిహెచ్‌సి

## - ఫలించిన మంత్రి ధర్మాన కృష్ణదాస్ కృషి



నరసన్నపేట : నరసన్నపేటలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఏరియా ఆసుపత్రి స్థాయికి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ప్రస్తుతమున్న 50 పడకల స్థానే వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయనున్నారు. పెరిగిన బెడ్ లకు అనుగుణంగా అవసరమైన సిబ్బంది నియామకాలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. త్వరలో వైద్య ఆరోగ్యశాఖ భర్తీ చేయనున్న దాదాపు పదివేల పోస్టులలో 15 స్టాఫ్ నర్సులు, 20 క్లాస్ ఫోర్, వైద్యులు, ఇతర అన్ని రకాల సిబ్బంది నియామకానికి నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. నరసన్నపేట నియోజకవర్గ ప్రజలు ఇప్పటి వరకూ మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం జిల్లా బోధనా (రిమ్స్) ఆసుపత్రికి వెళ్లాల్సి వచ్చేది. ఇకనుంచి నరసన్నపేట లోనే అన్ని రకాల వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్నాయి. సిహెచ్సి నుంచి ఏరియా ఆసుపత్రి గా అప్గ్రేడ్ చేయాలని కోరుతూ మంత్రి ధర్మాన కృష్ణదాస్ ఇటీవల వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని కి స్థానిక పరిస్థితులను వివరించారు. వెంటనే అవసరమైన ప్రతిపాదనలు కూడా సిద్ధం చేశారు. రోజుల వ్యవధిలోనే ప్రభుత్వం ఈ ప్రతిపాదనకు సాధ్యాసాధ్యాలను పరిశీలించి అవసరమైన అనుమతులు మంజూరు చేసింది.

# ఆటో డ్రైవర్లకు నిత్యావసర వస్తువులు పంపిణీ



సీతమ్మధార : 24వార్డు నక్కవానిపాలెం లో ప్రగతి భారత్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 24వార్డు ఆటో డ్రైవర్లకు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు చేతుల మీదుగా నిత్యావసర వస్తువులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ లాక్ డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు ప్రగతి ఫౌండేషన్ అండగా ఉండటం చాలా అభినందనియమని చెప్పారు ఈ కార్యక్రమంలో 24వార్డు అభ్యర్థి సాడీ పద్మరెడ్డి, వార్డు పెద్దలు, సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ చట్టంలో కీలక సవరణలు

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



అమరావతి: పంచాయతీరాజ్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్న ఉద్దేశంతోనే కీలక సవరణలు చేశామని ఆ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గ్రామ పంచాయితీ ఎన్నికలు 14 రోజుల లోపు, ఎంపీటీసీ, జడ్పీటీసి ఎన్నికలు 10 రోజులు లోపు నిర్వహించాలని సవరణలు చేశామని వెల్లడించారు. గ్రామ సర్పంచ్ స్థానికంగా నివాసం ఉండాలని, దీనివల్ల అభివృద్ధిపై మరింత దృష్టి పెట్టొచ్చునని అన్నారు. చట్ట సవరణలను ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బుధవారం వెల్లడించారు. గ్రామ సభలు సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్యంగా ఉన్నా, పంచాయతీ ఆడిట్ సకాలంలో నిర్వహించక పోయినా బాధ్యులను తొలగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. షెడ్యూల్డ్ తెగల ప్రాంతాల్లో అన్ని సీట్లు ఎస్టీలకే రిజర్వేషన్లు చేస్తూ చట్ట సవరణలు తీసుకు వచ్చామని తెలిపారు.

**నల్ల చొక్కాలు వేసుకుని సభకు రాలేదు**

వార్షిక బడ్జెట్‌లో బ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ. 200 కోట్లు కేటాయించడం పట్ల డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి హర్షం వ్యక్తం చేశారు.

బ్రాహ్మణుల తరుపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ ‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.


బ్రాహ్మణ కార్పొరేషన్ నిధులపై ప్రభుత్వంపై సోషల్ మీడియాలో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతిపక్ష నేతగా చంద్రబాబు విఫలమయ్యారని, నలుపు చొక్కాలు వేసుకొని సభకు రాకుండావెళ్లిపోయారని ఎద్దేవా చేశారు.

# ప్రభుత్వం అవినీతి జరిగిందని నిర్ధారించింది!



అమరావతి: ఆర్టీసీ బస్సుల కొనుగోలు స్కాం, ఫైబర్ గ్రిడ్ స్కామ్‌లకు సంబంధించిన అవినీతిని బయటకు తీస్తామని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. బుధవారం రెండో రోజు జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అవినీతి పరులపై విచారణ చేయకుండా ఎలా ఉంటామని ప్రశ్నించారు. ప్రభుత్వం అవినీతి జరిగిందని నిర్ధారించిందని తెలిపారు. ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు తమ ప్రభుత్వ హయాంలో అవినీతి జరగలేదని ఎందుకు ఖండించలేదని బొత్స నిలదీశారు. ఇతర రాష్ట్రాల్లో వాహనాలు కొనుగోలు చేయలేదని చెప్పండి అని సవాల్ విసిరారు. అప్పుడే తొందరపడితే ఎలా... ముందుంది ముసళ్ల పండుగ అని టీడీపీని ఉద్దేశించి బొత్స వ్యాఖ్యానించారు.

# సైనికుల మృతి తీవ్ర మనోవేదనను మిగిల్చింది : రాజ్‌నాథ్



దిల్లీ: గాల్వాన్ లోయలో భారత సైనికుల వీరమరణం తీవ్ర మనోవేదనను, బాధను మిగిల్చిందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రక్షణ కోసం మన సైనికులు అత్యున్నత స్థాయి శౌర్య, ప్రతాపాలను ప్రదర్శించారంటూ వారి త్యాగాల్ని గుర్తుచేసుకున్నారు. వారి ధైర్యసాహసాల్ని దేశం ఎప్పటికీ మరువలేదని వ్యాఖ్యానించారు. మరణించిన సైనికుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. యావత్తు దేశం భుజం భుజం కలిపి వారికి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. దేశం కోసం ప్రాణాల్ని త్యాగం చేసిన వీర సైనికులను చూసి యావత్తు దేశం గర్విస్తోందంటూ రాజ్‌నాథ్ ట్విటర్ వేదికగా భావోద్వేగపూరిత సందేశాన్ని పంచుకున్నారు. భారత్-చైనా ఘర్షణలో మన సైనికులు వీర మరణం పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వం స్పందించడం ఇదే తొలిసారి.

తూర్పు లద్దాఖ్‌లో సరిహద్దు వెంట గత ఆరు వారాలుగా నెలకొన్న ఘర్షణలు సోమవారం తీవ్ర రూపం దాల్చిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో భారత్‌కు చెందిన కర్నల్ సంతోష్ బాబు సహా 20 మంది దేశ సేవలో ప్రాణాలు కోల్పోయారు. చైనా వైపు కూడా భారీ ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం. ఈ పరిణామాలపై మంగళవారమే భారత సైన్యం అధికారిక ప్రకటన చేసింది. అనంతరం ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సహా పలువురు ఉన్నతాధికారులు, సైనికాధికారులు ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. పరిస్థితిని సమీక్షించారు.

# నేడు తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

హైదరాబాద్ : ఈ నెల 18న సాయంత్రం.. తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల కానున్నాయి. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలను ఒకేసారి విడుదల చేయనున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ప్రకటించారు. ఇంటర్ పరీక్షా ఫలితాలకు సంబంధించిన అన్ని పనులు పూర్తయ్యాయని, తుది నివేదికను విద్యాశాఖకు సమర్పించినట్లు ఇంటర్ బోర్డు సెక్రటరీ తెలిపారు. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు మొత్తం 9.65 లక్షల మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా 95.72 శాతం మంది హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,339 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. మార్చి 4వ తేదీన ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు.. ఆ నెల 23వ తేదీ వరకు కొనసాగిన విషయం విదితమే.

# సన్నిధి యాదవులకు వారసత్వ హక్కును కల్పించిన సీఎం



విశాఖపట్నం : తిరుమల తిరుపతి దేవస్థానం లో సన్నిధి గొల్లకు వంశపారంపర్య హక్కును కల్పిస్తూ తీసుకున్న నిర్ణయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. యాదవులు చరిత్రను, కీర్తి ప్రతిష్ఠలు ను పెంచారని సంతోషం వెలిబుచ్చారు. దశాబ్దాలుగా పరిష్కారం కానీ సన్నిధి గొల్లల సమస్యను జనప్రియ నేత జగన్మోహన్ రెడ్డి ఎంతో పెద్ద మనసుతో పరిష్కరించారని ఆనందం తో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పాదయాత్ర లో ఇచ్చిన హామీని జగన్ మేనిఫెస్టోలో చేర్చారని, ఇచ్చిన మాట ప్రకారం ఆ హామీ ని నెరవేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి దక్కుతుందని అన్నారు. యాదవ సామాజిక వర్గం తరుపున ధన్యవాదాలు తెలిపారు. గతంలో టీడీపీ, చంద్రబాబు నాయుడు యాదవులును కేవలం పావులుగా వాడుకున్నారే తప్ప, ఎలాంటి న్యాయం చేయలేదని ఎద్దేవా చేశారు. భవిష్యత్తు లో యాదవులు అందరూ జగన్ వైపే ఉంటారని అన్నారు. తండ్రి వైస్సార్ 5 వేలు నుంచి 18 వేలు చేయగా తనయుడు వారసత్వ హక్కును కల్పించడం తో చరిత్రలో నిలిపోతారని అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మొల్లి



అప్పారావు, పక్కుర్తి చిన్న, గోలగాని శ్రీను , పల్లా చింతల్లి పీతల గోవింద్ గారు, పల్లా దుర్గారావు , సారిపల్లి గోవింద్ , పుర్రె సురేష్ , ఉరుకుటి నారాయణరావు, పీతల వాసు, యల్లాజి యాదవ్ , చందక సురేష్ పాల్గొన్నారు.

# 'పెద్దల సభను అప్రతిష్టపాలు చేశారు'

అమరావతి : యనమల రామకృష్ణుడు తన తెలివితేటలతో సభను విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నించారని డిప్యూటీ సీఎం పిల్లి సుభాష్ చంద్రబోస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం సభ నడపమని వేడుకునే దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలి నిరవధిక వాయిదా అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'రూల్ 90 ప్రకారం ఏదైనా అంశంపై చర్చ చేపట్టాలంటే ఒక రోజు ముందుగానే నోటీసు ఇవ్వాలి. ఛైర్మన్, సభా నాయకుడితో మాట్లాడి పరిగణలోకి తీసుకోవాలి. ఇవేమీ పట్టించుకోకుండా ఛైర్మన్ రూల్ 90ని పరిగణలోకి తీసుకున్నారు. ద్రవ్యవినిమయ బిల్లు ఆమోదిస్తే తప్ప ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి. ప్రభుత్వ ఖజానా నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేం. ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లో పెట్టాలన్న ఆలోచనతోనే టీడీపీ వ్యవహరించింది. ఉన్నత లక్ష్యాల కోసం ఏర్పడ్డ పెద్దల సభను అప్రతిష్టపాలు చేశారు. టీడీపీకి రాజకీయమే ప్రాధాన్యత. రాష్ట్ర ప్రజల బాగోగులు అవసరం లేదు. ఆర్థిక మంత్రి చేతులు జోడించి వేడుకున్నా పట్టించుకోలేదు. 33వేల ఎకరాల్లో వ్యాపారం చేసుకోవడం కోసమే ప్రభుత్వ బిల్లులను అడ్డుకున్నారు. టీడీపీ సభ్యులు కుట్రతోనే సభకు వచ్చారు'అని సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు.

**మంత్రిపై దాడి చేశారు: కన్నబాబు**

టీడీపీ ఎమ్మెల్సీలు మంత్రిపై దాడికి దిగారని మంత్రి కన్నబాబు ఆరోపించారు. టీడీపీ సభ్యులు వెల్‌లోకి వచ్చి ఆందోళన చేస్తుంటే సరికాదని చెప్పినందుకు మంత్రి వెల్లంపల్లిపై దాడి చేశారని అన్నారు. శాసన మండలి చరిత్రలో ఇదొక దురుద్దినం మంత్రి కన్నబాబు వ్యాఖ్యానించారు. సభలో లోకేష్ ఫొటోలు తీస్తూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రిపై దాడి చేసిన టీడీపీ సభ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

# మా వ్యాక్సిన్ ఏడాది పాటు కాపాడుతుంది



న్యూఢిల్లీ/బ్రస్సెల్స్ : కరోనా వైరస్ సోకకుండా తమ కోవిడ్-19 వ్యాక్సిన్ సంవత్సరం పాటు రక్షణ కల్పించే అవకాశం ఉందని బ్రిటిష్ ఔషధ తయారీ సంస్థ ఆస్ట్రాజెనెకా సీఈవో పాస్కల్ సోరియట్ వెల్లడించారు. బ్రిటన్ లో మొదటి దశ ట్రయల్ త్వరలో ముగియనుందనీ, మూడవ దశ కూడా ఇప్పటికే ప్రారంభమైందని పాస్కల్ చెప్పారు. అన్నీ సవ్యంగా జరిగితే ఆగస్టు లేదా సెప్టెంబరులో క్లినికల్ ట్రయల్స్ ఫలితాలు రానున్నాయని చెప్పారు. అలాగే దీనికి సమాంతరంగా వ్యాక్సిన్ తయారీ కొనసాగుతోందన్నారు. అన్ని ఫలితాలు అనుకూలిస్తే అక్టోబర్ నుండి వ్యాక్సిన్ పంపిణీకి సిద్ధంగా ఉంటామని సోరియట్ వెల్లడించారు. మంగళవారం బెల్జియం రేడియో స్టేషన్‌తో మాట్లాడుతూ పాస్కల్ ఈ వివరాలు అందించారు.

కాగా ఇప్పటికే బ్రిటన్, అమెరికా దేశాలతో కీలక ఒప్పందాలను చేసుకున్నఆస్ట్రాజెనెకా, ఇటీవల యూరోపియన్ యూనియన్‌కు 400 మిలియన్ మోతాదుల వరకు వ్యాక్సిన్‌ను సరఫరా చేయడానికి ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్‌తో కూడా ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం భాగస్వామ్యంతో అభివృద్ధి చేసిన టీకాపై మానవ ట్రయల్స్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

# సంతోష్ పార్థివదేహం సూర్యాపేట తరలింపు

## నేడు ఉదయం 8 గంటలకు అంత్యక్రియలు



హైదరాబాద్: భారత్ సరిహద్దుల్లో చైనా దురాగతానికి అమరుడైన కర్నల్ సంతోష్‌బాబు పార్థివదేహం హైదరాబాద్‌లోని హకీంపేట విమానాశ్రయానికి చేరుకుంది. ఆ వీర జవాను పార్థివ దేహానికి తెలంగాణ గవర్నర్ తమిళిసైతో మంత్రులు కేటీఆర్, మహమూద్ అలీ, మల్లారెడ్డి, ఎంపీ రేవంత్ రెడ్డి, డీజీపీ మహేందర్ రెడ్డి తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. సంతోష్‌బాబు భార్య, పిల్లలు కూడా అక్కడే ఉన్నారు. ప్రత్యేకంగా అంబులెన్స్‌లో సంతోష్‌బాబు పార్థివదేహాన్ని సూర్యాపేటకు తరలించారు. తొలుత హైదరాబాద్‌లోనే అంత్యక్రియలు నిర్వహించాలని అధికారులు కోరగా.. తాము స్వస్థలంలోనే నిర్వహించుకుంటామని ఆయన తల్లిదండ్రులు చెప్పడంతో రేపు ఉదయం 8 గంటలకు సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రేపు సూర్యాపేట నుంచి స్వస్థలమైన కేసారం వరకు అంతిమయాత్ర నిర్వహించనున్నారు. అనంతరం అక్కడే అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా వారు సిఐఎస్‌ఎఫ్ కోవిడ్ వారియర్‌కు

# పిపిఇ కిట్లు మరియు శానిటైజర్స్ పంపిణీ

విశాఖపట్నం : విశాఖపట్నం విమానాశ్రయంలో మన సిఐఎస్ఎఫ్ కోవిడ్ వారియరకు బ్యాంక్ ఆఫ్ బరోడా, విశాఖపట్నం ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం వారు 50 పిపిఇ కిట్లు మరియు 15 లీటర్ల శానిటైజర్ అందించారు. బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క ప్రాంతీయ అధికారి అయినటువంటి శ్రీశైలేంద్ర కుమార్ సింగ్ మరియు ఇతర సిబ్బంది సమన్వయంతో పంపిణీ చేశారు. కిట్లు మరియు శానిటైజర్ ను సిఐఎస్ఎఫ్ ఇన్ ఛార్జి డివైకి అప్పగించారు. తదుపరి శ్రీ ఎస్ హెచ్. షాదిక్ మాస్సి అవసరమైన సామాజిక దూర మార్గదర్శకాలు మరియు జాగ్రత్తలు పాటించారు.





Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com